

# మనం

## నల్లగొండ

సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

శుక్రవారం | 20 | అక్టోబర్ | 2023 | పేజీలు: 9


## న్యూట్రిషన్ కిట్లు అందజేత



న్యూట్రిషన్ కిట్లను అందజేస్తున్న డిఎంహెచ్ఓ

**తిరుమలగిరి అక్టోబర్ 19 మనం న్యూస్:** మండల పరిధిలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గురువారం జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి కోట చలం గర్భిణి స్త్రీలకు న్యూట్రిషన్ కిట్లను అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.....గర్భిణి స్త్రీలు విధిగా ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలని, వైద్యశాఖ అందిస్తున్న న్యూట్రిషన్ కిట్‌ను సద్వినియోగం చేసుకోవాలని, ప్రతి రోజు క్రమం తప్పకుండా ఉదయం, సాయంత్రం వ్యాయామం చేయాలని, తద్వారా సహజ కాన్పుకు సులభతరం అవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో వైద్యురాలు మల్లెల వందన, సిహెచ్ఓ బిచ్చు నాయక్, సూపర్వైజర్ రామచంద్ర, స్వరూపకూమారి, ఆశవర్కర్లు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కుంభకోణాలు, అవినీతికి కేరాఫ్ అడ్రస్ కాంగ్రెస్: మంత్రి



సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి

**సూర్యాపేట అక్టోబర్ 19 మనం ప్రతినిధి:** కుంభకోణాలు, అవినీతికి కేరాఫ్ అడ్రస్‌గా కాంగ్రెస్ పార్టీ నిలుస్తుందని, ప్రధాని మోడీ దయాదక్షిణ్యాల మీద గాంధీ కుటుంబం బ్రతుకుందని మంత్రి గుంటక ఒడ్ల జగదీష్‌రెడ్డి విమర్శించారు. గురువారం పార్టీ కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ అధినేత రాహుల్ గాంధీ చేసిన వాఖ్యలపై విలేకరుల సమావేశం నిర్వహించి మాట్లాడుతూ.... రాహుల్ గాంధీకి ఉన్న ఏకైక అర్హత వారసత్వ అర్హతనేనని పేర్కొన్నారు. అసలు ఆ పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గేని పక్కకు పడేసిన గాంధీ కుటుంబం, సిఎం కేసిఆర్‌ను కుటుంబ పాలన అని అనటం విడ్డూరంగా ఉందని, బోఫర్స్ కేసులో పీకల లోతు కూరుకుపోయిన చరిత్ర గాంధీ కుటుంబానిది కాదా అని ప్రశ్నించారు. గుజరాత్ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ అటువైపుకు చూడకపోవడమే బిజెపి లాలూచీ రాజకీయాలకు నిదర్శమని, తెలంగాణలోని ప్రజలకు చెప్పుకోడానికి ఏమిలేకనే నోటికి వచ్చిన అబద్దాలను ప్రచారం చేస్తున్నారన్నారు. కేసిఆర్‌ను విమర్శించడమంటే సూర్యుడిపైకి ఊమ్మి వేయడమేనని, ఆయన వలనే రాష్ట్రం ఇప్పుడు సస్యశ్యామలంగా మారిందని, అన్ని వర్గాల ప్రజలకు పార్టీలకు అతీతంగా న్యాయం చేసిందని, పగటి దొంగలు రాసిచ్చిన స్క్రిప్ట్ చదివి రాహుల్ అభాసుపాలు అవుతున్నాడని, ఏ యాత్రను చివరి వరకు ముగించిన మిగతా 2లో...

## తనిఖీల్లో బాగంగా భారీగా బంగారం, వెండి పట్టివేత



**చిట్యాల, అక్టోబర్ 19(మనం న్యూస్ ):** హైదరాబాద్ - విజయవాడ నేషనల్ హైవే చిట్యాల వద్ద పోలీసుల విస్తృత తనిఖీలు. తనిఖీల్లో బాగంగా భారీగా బంగారం, వెండి పట్టివేత. రూ 31.8 కోట్ల విలువైన బంగారం, వెండి స్వాధీనం. రెండు కార్లలో తరలిస్తుండగా పట్టుకున్న పోలీసులు. ఓ కారులో పట్టుబడ్డ రూ 13.8 కోట్ల విలువ గల 30కిలోల బంగారం, 188కిలోల వెండి స్వాధీనం. మరో కారులో 40 కిలోల బంగారం,190 కిలోల వెండి ఆభరణాలు స్వాధీనం. పట్టుబడ్డ సొత్తు జ్యువెల్లరీ దుకాణాలకు సంభందించినదిగా గుర్తింపు... ఎన్నికల కోడ్ అమల్లో ఉండడంతో సీజ్ చేశామని సీఐ మహేష్, ఎస్సై ఇరుగు రవి తెలియజేశారు.

## నిర్ణయించిన ధరల మేరకు రేట్లు ఉండాలి

- కలెక్టర్ ఎస్ వెంకట్రావ్



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ అధికారులు



**సూర్యాపేట అక్టోబర్ 19 మనం ప్రతినిధి:** అభ్యర్థుల ఎన్నికల ప్రచార కార్యక్రమంలో ఉపయోగించి ప్రచార సామాగ్రి ధరలు జిల్లా కమిటీ నిర్ణయించిన మేరకు మాత్రమే ఉండాలని కలెక్టర్ ఎస్ వెంకట్రావ్ అన్నారు. గురువారం కలెక్టరేట్ కార్యాలయంలో ఎన్నికల సామాగ్రి ధరలు, ఎన్నికల పరికాల మొదటి విడుత ర్యాండమైజేషన్‌పై రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశాన్ని ఎస్పీ రాహుల్ హెగ్డేతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.....నేడు జిల్లాలోని నాలుగు నియోజకవర్గాలకు పాత కలెక్టరేట్‌లోని వివి ప్యాడ్స్, ఈవిఎంల ర్యాండమైజేషన్ పూర్తి చేసి ఆయా నియోజకవర్గాలలోని స్ట్రాంగ్ రూమ్‌లలో భద్ర పరచడం జరుగుతుందని, వాటిని భద్రపరిచేందుకు తీసుకెళ్లే సమయంలో అన్ని పార్టీల ప్రతినిధులువాహానాల వెంట వెళ్లి పరిశీలించవచ్చునని, వాహానాలన్నింటికి జిపిఎస్ ట్రాకింగ్ సిస్టమ్ అమర్చడం జరిగిందని తెలిపారు. ఎన్నికల ప్రచార సామాగ్రి ఈ నెల 12న వివిధ రాజకీయ పార్టీల సమక్షంలో నిర్ణయించిన రేట్ల ప్రకారమే ఉండాలని, తెలంగాణ రాష్ట్ర శాసనసభ సార్వత్రిక ఎన్నికల వ్యయాన్ని నమోదు చేయడానికి మాత్రమే రేట్లు పరిగణలోకి తీసుకోబడతాయన్నారు. అనంతరం ఎస్పీ మిగతా 2లో...

## ఎన్నికల ఫిర్యాదులపై వెంటనే స్పందించాలి

- జిల్లా కలెక్టర్ జండగే హనుమంతు కొండిబా



సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్

**భువనగిరి, అక్టోబర్ 19 (మనం న్యూస్):** ఎన్నికల ఫిర్యాదులపై వెంటనే స్పందించాలని జిల్లా కలెక్టర్ హనుమంతు కె.జెండగే టీముల అధికారులకు సూచించారు. గురువారం నాడు జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఆలేరు, భువనగిరి నియోజకవర్గాలకు సంబంధించిన ఫ్లయింగ్ స్క్వాడ్, స్టాటిస్టికల్, వీడియో సర్వైలెన్స్, వీడియో వ్యూయింగ్, అసిస్టెంట్ ఎక్స్పెండిచర్, అకౌంటింగ్ టీమ్, ఎంసిఎంసి తదితర టీముల అధికారులతో ఆయన సమావేశమై మాట్లాడుతూ ఎన్నికల కమిషన్ ప్రతి విషయాన్ని నిశితంగా గమనిస్తుందని, జిపిఎస్ పద్ధతి ద్వారా నోడల్ టీములపై నిరంతర పర్యవేక్షణ ఉంటుందని తెలిపారు. డబ్బు, మద్యం, బహుమతుల పంపిణీపై పకడ్బందీగా నిఘా ఉంచాలని, చెక్ పోస్టులు, జిల్లా సరిహద్దులలో అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఎన్నికల సమయంలో సి-విజిల్ ద్వారా వచ్చే ఫిర్యాదులపై వెంటనే స్పందించి సమస్యను పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని, కంట్రోల్ మిగతా 2లో...



**భరతనాట్యంలో 10 ప్రపంచ రికార్డులు సాధించిన నాట్య గురువు తిరుపతి స్వామి శిష్య బృందం** 2లో

**పోలీస్ అమరవీరుల త్యాగాలు మరువలేనివి: ఎస్పీ** 3లో

**ఎమ్మెల్యేగా గెలిపించండి కొండపైకి ఆటోలు నడిచే విధంగా కృషి చేస్తా**

**టిపిసిసి ప్రధాన కార్యదర్శి బీర్ల ఐలయ్య** 6లో

## కోదాడలో మరోసారి గులాబీ జెండా ఎగరడం ఖాయం

- ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్
- వ్యవసాయ రంగానికి అన్ని రకాలగా సహకారాలను రాష్ట్ర ప్రభుత్వం అందిస్తుంది.
- కోదాడలో బిఆర్ఎస్ పార్టీని అత్యధిక మెజార్టీతో గెలిపించి సీఎం కేసీఆర్కి కానుకగా ఇస్తాం
- పేదల సంక్షేమం కొనసాగాలంటే మళ్ళీ కెసిఆర్ రావాలి
- 90 లక్షల కుటుంబాలకు ప్రతి కుటుంబానికి బీమా కెసిఆర్ ధీమా.. చాలా గొప్ప పథకం



**అనంతగిరి అక్టోబర్19 (మనం న్యూస్)** కోదాడలో మరోసారి గులాబీ జెండా ఎగరడం ఖాయం అని బిఆర్ఎస్ అభ్యర్థి బొల్లం మల్లయ్య యాదవ్ అన్నారు. గురువారం అనంతగిరి మండలం శాంతినగర్ ఎస్వీఎస్ ఫంక్షన్ హాల్‌లో మండలంలోని అన్ని గ్రామాలకు సంబంధించిన బూత్ కమిటీ మరియు ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ ముఖ్య అతిథులుగా పాల్గొని మాట్లాడుతూ.....బిఆర్ఎస్ గెలుపు కోసం గ్రామ స్థాయి నుంచి ప్రతి కార్యకర్త బీఆర్ఎస్ పార్టీ కోసం సైనికుల్లా పని చేయాలి ఆయన పిలుపునిచ్చారు .కోదాడ గడ్డపై మరోసారి గులాబీ జెండా ఎగరడం ఖాయం అని ఆయన తెలిపారు.రాష్ట్ర ప్రభుత్వం ఏం చేసిందో మన అనుభవంలో ఉంది అని ఆయన అన్నారు.కోదాడ నియోజకవర్గం అభివృద్ధి పథంలో దూసుకుపోతుంది అని ఆయన తెలిపారు.సీఎం కేసీఆర్ నిరుపేదలకు కావాల్సిన వాటిని సంక్షేమ పథకాల రూపంలో మిగతా 2లో...

c m y k

## కుంభకోణాలు, అవినీతికి కేరాఫ్ అడ్రస్ కాంగ్రెస్ః మంత్రి

(మొదటి పేజీ తరువాయి)

చరిత్ర ఆయనకు లేదని, ఏ యాత్రలు బిఆర్ఎస్ జైత్ర యాత్రను ఆపలేవని, హ్యాట్రిక్ విజయం తమేదనని జోస్యం చెప్పారు. కాంగ్రెస్ పాలిత రాష్ట్రాలలో రైతులకు 5 గం. కరెంట్, పండించిన పంటను సైతం కొనలేనమని చేతులేత్తిసిన చేతకాని దద్దమ్మ ప్రభుత్వమని అన్నారు. ఈ సమావేశంలో రాజ్యసభ సభ్యుడు బడుగుల లింగయ్య యాదవ్, గ్రంథాల యాల సంస్థ చైర్మన్ నిమ్మల శ్రీనివాస్‌గౌడ్, ఆ పార్టీ పట్టణ అధ్యక్షుడు సవరాల సత్యనారాయణ, నరసింహరెడ్డి, తదితరులు పాల్గోన్నారు.

**మంత్రి జగదీష్‌రెడ్డి సమక్షంలో బిఆర్ఎస్‌లో చేరిన కార్యకర్తలు**

సూర్యాపేట పట్టణం, ఆత్మకూర్ఎస్ మండలానికి చెందిన పలువురు ఇతర పార్టల నుండి గురువారం మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి సమక్షంలో బిఆర్ఎస్ పార్టీ కండువ కప్పుకున్నారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో సిఎం కేసిఆర్ చేసిన అభివృద్ధి సంక్షేమ పథకాలకు ఆకర్షితులై ఇతర పార్టీల నుండి బిఆర్ఎస్‌లోకి చేరుతున్నారని, నమ్మకంగా పని చేసిన వారికి పార్టీ ఎప్పుడు సముచిత స్థానాన్ని కల్పిస్తుందని పేర్కోన్నారు. కనుకు యల్లయ్య, దామోదర్, వెంకటేష్, యల్లమ్మ, అనసూర్యమ్మ, శైలజ, రమణ, రాజు, రాకేష్ తదితరులు పార్టీ కండువ కప్పుకున్నారు.

## నిర్ణయించిన ధరల మేరకు రేట్లు ఉండాలి

(మొదటి పేజీ తరువాయి)

మాట్లాడుతూ..... మైక్, సౌండ్ సిస్టం, అనుమతి కొరకు ముందుగా ధరఖాస్తు చేసుకోవాలని, ప్రజలకు ఎలాంటి ఇబ్బందికలుగకుండా పార్టీ ప్రచారాలను చేపట్టాలని సూచించారు. అంతకు ముందుకు సివిజిల్ యాప్‌పై ప్రజలకు అవగాహన సమావేశాన్ని సంబంధిత అధికారులతో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అధనపు కలెక్టర్ వెంకట్‌రెడ్డి, ఆర్‌డిఓ వీరబ్రహ్మాచారి, డిఎస్పీ నాగభూషణం, మున్సిపల్ కమీషనర్ రామాంజులరెడ్డి, రాజకీయ పార్టీల ప్రతినిధులు, సిబ్బంది తదితరులుపాల్గోన్నారు.

## ఎన్నికల ఫిర్యాదులపై వెంటనే స్పందించాలి

(మొదటి పేజీ తరువాయి)

రూముకు ఫిర్యాదులు అందిన వెంటనే సంబంధిత రిటర్నింగ్ అధికారులకు సమాచారం అందించి పరిష్కారం దిశగా కృషి చేయాలని, ఫిర్యాదులపై 90 నిమిషాల లోపు సంబంధిత ప్రాంతానికి చేరుకొని చర్యలు తీసుకోవాలని, అధికారులు సమన్వయంతో పని చేయాలని, టీములు 24 గంటలు అప్రమత్తంగా ఉండాలని, ఎన్నికల విధులలో భాగంగా పట్టుబడిన నగదును సీజ్ చేసి జిల్లా కోశాధికారి కార్యాలయానికి అప్పగించాలని తెలిపారు. ఎన్నికల నిర్వహణ కొరకు నియమించిన బృందాల పనితీరును పర్యవేక్షించడం జరుగుతుందని, రిజర్వులో ఉన్న అధికారులు కూడా నిబంధనల పట్ల క్షుణ్ణంగా అవగాహన కలిగి ఉండాలని, వారు కూడా విధులు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. అధికారులు సమర్థవంతంగా విధులు నిర్వహించి ఎన్నికలు ప్రశాంతంగా, పారదర్శకంగా జరిగేలా కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జి.వీరారెడ్డి, జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ ఏ. భాస్కరరావు, ఎం.సి.సి. నోడల్ అధికారి సునంద, జిల్లా కలెక్టరేట్ ఎన్నికల విభాగం సూపరింటెండెంట్ నాగేశ్వరా చారి, వివిధ టీముల అధికారులు పాల్గొన్నారు.

## తుంగతుర్తి నియోజకవర్గ పాస్టర్స్ అసోసియేషన్ ఛైర్మన్‌గా చంద్రశేఖర్



**జాజిరెడ్డిగూడెం, అక్టోబర్19(మనం న్యూస్)ః** తుంగతుర్తి నియోజకవర్గ పాస్టర్స్ అసోసియేషన్ ఛైర్మన్‌గా కేలోతు చంద్రశేఖర్ ఏకగ్రీవంగా ఎన్నికైరు. గతంలో నియోజకవర్గంలో రెండు పాస్టర్ కమిటీలు ఉండగా ఒకే కమిటీగా ఏర్పడినట్లు తెలిపారు. ఈసందర్భంగా చంద్రశేఖర్ మాట్లాడుతూ తన ఎన్నికకు సహకరించిన ప్రతి ఒక్కరికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## ఉచిత హామీలు ఇచ్చి అమలు చేయని ప్రభుత్వం బిఆర్ఎస్ఃసంకినేని

**సూర్యాపేట టౌన్ అక్టోబర్ 19 మనం న్యూస్ః** ఎన్నికల సమయంలో బిఆర్ఎస్ ప్రభుత్వం ఉచిత హామీలను ఇచ్చి వాటిని అమలు చేయలేదని, ఇచ్చిన మాట తప్పిన సిఎం కేసిఆర్, మంత్రి జగదీష్‌రెడ్డిలను ఓడించి తీరాలని బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు సంకినేని వెంకటేశ్వర్రావు అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని వేంకటేశ్వర స్వామి దేవాలయంలో కుటుంబ సమేతంగా ప్రత్యేక పూజలు నిర్వహించి పార్టీ ప్రచారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ....... బిఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలు అవినీతి పార్టీలన్నారు. మంత్రి జగదీష్‌రెడ్డి ఎన్నికల్లో గెలిపిస్తే పేదలకు డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లు, ఇండ్ల స్థలం ఉన్నవారికి రూ. 5 లక్షలు ఇస్తానని చెప్పి మోసం చేశాడని, గిరిజనులకు గిరిజన బంధు ఇవ్వకుండా అనుచరులకు మంత్రి పథకాలను అందించాడని, తండాలలో బెల్టు షాపులు విపరీతంగా పెంచి పేదల కష్టాన్ని సిఎం కేసిఆర్, మంత్రి జగదీష్‌రెడ్డిలు దోచుకుంటున్నారని, వరి ధాన్యానికి మద్దతు ధరను పెంచి ఘనత కేంద్రంలోని బిజెపిదేనని పేర్కోన్నారు. జిల్లాలోని రైస్ మిల్లర్లతో మంత్రి కుమ్మక్కై అవినీతి సోమ్మును కొల్లగొట్టాడని చెప్పారు. అసంఘటిత కార్మికులు మృతి చెందితే ఈ శ్రామ్ కార్డు ద్వారా కేంద్ర ప్రభుత్వం రూ. 5 లక్షలు ఇవ్వడమేకాకుండా ఆయుష్మాన్ భారత్ పథకం ద్వారా ప్రజలకు రూ. 5 లక్షల వరకు ఉచిత ఆరోగ్య వైద్య ఖర్చులు అందజేసే పథకం ప్రవేశపెట్టిందని, తనను రాబోయే ఎన్నికల్లో గెలిపిస్తే కేంద్ర ప్రభుత్వంతో మాట్లాడి రైతులకు రావాల్సిన ఉచిత పథకాలను తీసుకువస్తానన్నారు. కేంద్ర ప్రభుత్వం ఉచిత వైద్యం, విద్య, నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలను కల్పించడమే లక్ష్యంగా పెట్టుకుందని అన్నారు. అనంతరం సూర్యాపేట మండల పరిధిలోని ఇమాంపేట, జాటోత్ తండా, రామ్‌ల తండా, రూప్లా తండా, తాళ్లఖమ్మంపహాడ్, జమున నగర్, కాసరబాధలలో ప్రచారం చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులుపాల్గోన్నారు.



ప్రచార ర్యాలీని ప్రారంభిస్తున్న సంకినేని

## భరతనాట్యంలో 10 ప్రపంచ రికార్డులు సాధించిన నాట్య గురువు తిరుపతి స్వామి శిష్య బృందం

**కోదాడ,అక్టోబర్ 19 మనం న్యూస్:** ఇంటర్నేషనల్ కర్నాటిక్ మ్యూజిక్ అండ్ డాన్స్ (ఐసిఎండిఏ) మరియు గవర్నమెంట్ ఆఫ్ ఆంధ్ర ప్రదేశ్ భాషా సాంస్కృతిక శాఖ మరియు కనకదుర్గమ్మ దేవాదాయ శాఖ సంయుక్తంగా నిర్వహించిన ఆదిశంకరాచార్య రచించిన మహిషాసురమర్ధిని శ్లోకాలకు ప్రపంచవ్యాప్తంగా నిర్వహించిన లైవ్ కాంటెస్ట్‌లో పాల్గొని అద్భుతమైన నృత్య ప్రదర్శన చేసినందుకు పది ప్రపంచ రికార్డుల్లో పేరు నమోదు అయిందని శ్రీ తన్వీ నటరాజ్ డ్యాన్స్ స్కూల్ నిర్వాహకులు నాట్య గురువు తిరుపతి స్వామి తెలియజేశారు. 10 ప్రపంచ రికార్డులు ఒకటేసారి నిర్వహించడం ఇదే మొదటి సారని మొదటి కార్యక్రమంలోనే నాట్య విద్యార్థులు ఎన్నో నెలలు నేర్చుకొని పది ప్రపంచ రికార్డుల్లో స్థానం సంపాదించుకోవడం వరల్డ్ రికార్డ్స్ మెడల్స్ సాధించడం ఎంతో గొప్ప విషయమని 10 ప్రపంచ రికార్డులు సాధించిన విద్యార్థులకు ఈ అచీవ్మెంట్ మరియు సర్టిఫికెట్స్ వారి బంగారు భవిష్యత్తుకు ఎంతో ఉపయోగకరమని నాట్య రంగంలో పది ప్రపంచ రికార్డులు సాధించిన ఘనత తమ శిష్య బృందానికి దక్కిందని తెలియజేశారు. ఈ ఘనత నాట్య విద్యార్థుల కే కాకుండా వారి తల్లిదండ్రులకు మరియు ఈ ప్రాంతానికి ఎంతో గర్వకారణం అని ఈ విధంగా ఇంకా ఎంతోమంది విద్యార్థులు శాస్త్రీయ నృత్యాన్ని నేర్చుకోవాలని అన్నారు. విద్యార్థులకు వరల్డ్ రికార్డ్ మెడల్స్ 10 ప్రపంచ రికార్డుల సర్టిఫికెట్స్ మరియు గవర్నమెంట్ ఆఫ్ ఆంధ్ర ప్రదేశ్ భాషా సాంస్కృతిక శాఖ వారి సర్టిఫికెట్ నాట్య గురువు తిరుపతి స్వామి నాట్య విద్యార్థులకు అందజేశారు. ఈ రికార్డులు సాధించిన చిన్నారులు అక్షయ, ఉమాశ్రావణి, మనోజ్ఞ,లౌక్య, కుసుమ, అమృశ, మోక్షితలు. పది ప్రపంచ రికార్డులు ఏషియన్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్,ద బ్రిటిష్ వరల్డ్ రికార్డ్స్,నోబెల్ వరల్డ్ రికార్డ్స్,ఇండియా వరల్డ్ రికార్డ్స్,ద ఛాంపియన్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్,మార్వెలెస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్,హై రేంజ్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్,జెమ్స్ వరల్డ్ రికార్డ్స్,యూనిక్ వరల్డ్ రికార్డ్స్,ఫెంటాస్టిక్ అచీవ్మెంట్ వరల్డ్ రికార్డ్స్లనాట్యవిద్యార్థులు పేరు నమోదు చేసుకున్నారు.

## బిఆర్ఎస్ చేస్తున్న ఆరాచకాలను ప్రజలు గమనిస్తున్నారుః వట్టె జానయ్య



సమావేశంలో మాట్లాడుతున్న జానయ్య యాదవ్

**సూర్యాపేట టౌన్ అక్టోబర్ 19 మనం న్యూస్ః** రాష్ట్రంలో బిఆర్ఎస్ పార్టీ ఆరాచకాలను ప్రజలు గమనిస్తున్నారని, గడీల పాలనను అంతం చేయాలని బహుజన్ సమాజ్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి వట్టె జానయ్య యాదవ్ అన్నారు. గురువారం ఆ పార్టీ కార్యాలయంలో 30వ వార్డుకు చెందిన పలువురు ఇతర పార్టీల కార్యకర్తలు బిఎస్పీలోకి చేరారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ..... బహుజన రాజ్య స్థాపనకు బడుగుబలహీన వర్గాల ప్రజలంతా ఏకంకావాలని, పేట నియోజకవర్గంలో బహుజన రాజ్యానికి కృషి చేయాలని కోరారు. అంతకు ముందు పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలతో సమావేశం నిర్వహించి మాట్లాడారు. బహుజన బిడ్డగా తనను గెలిపించేందుకు ప్రతి ఒక్క కార్యకర్త శ్రమించాలని,ఎస్సీ,ఎస్టీ,బీసి,మైనార్టీ ప్రజలందరు తనను దీవించాలని, అగ్రవర్ణాలు బహుజనులను అణగ దొక్కడానికి ప్రయత్నిస్తున్నారని, ప్రజలు దీనిని గమనించాలని వేడుకున్నారు. ప్రజా బలం ముందు ధనబలం పనిచేయదన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గోన్నారు.

## మాదిగల విశ్వరూప మహాసభ కరపత్రాల ఆవిష్కరణ

**జాజిరెడ్డిగూడెం, అక్టోబర్19(మనం న్యూస్)ః** మాదిగల విశ్వరూప మహాసభ కరత్రాలను గురువారం అర్వపల్లిలో ఆవిష్కరించారు. ఈసందర్భంగా ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు ఇటికాల చిరంజీవి మాట్లాడుతూ నవంబర్ 7న జరిగే విశ్వరూప మహాసభను విజయవంతం చేయాలని కోరారు. ఈకార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు దామోర్ల లాలయ్య, జిల్లా కోశాధికారి ఉబ్బపెల్లి బాలయ్య, వీరు,



యేదాసు కృష్ణ, అల్లేయ్య, పవన్, ఉమేష్, సాయికిరణ్, ప్రవీణ్, అశోక్, అంజి, శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

## కోదాడలో మరోసారి గులాబీ జెండా ఎగరడం ఖాయం

(మొదటి పేజీ తరువాయి)

అందజేస్తుండడంతో ప్రజలంతా సుఖసంతోషాలతో వుంటున్నారని రైతు సంక్షేమమే సీఎం కేసీఆర్ ధ్యేయం అని ఆయన అన్నారు. వ్యవసాయ రంగానికి అన్ని రకాలగా సహకారాలను రాష్ట్ర ప్రభుత్వం అందిస్తుంది అని రైతులు పండించిన ప్రతి గింజను రాష్ట్ర ప్రభుత్వం కొనుగోలు చేస్తుంది అని ఆయన అన్నారు. గతంలో 200 ఉన్న పెన్షన్ ను స్వరాష్ట్రంలో 2016 చేసిన ఘనత ముఖ్యమంత్రి దక్కుతుంది అని గత పాలకులకు ఇలాంటి పథకాలు అమలు చేయాలనే సోయి కూడా లేదు అని పేదల సంక్షేమం కొనసాగాలంటే మళ్ళీ కెసిఆర్ రావాలి అని ఆయన చెప్పారు. ప్రజల మనసులో కేసీఆర్ ఉన్నారు అని ఆయన అన్నారు. అభివృద్ధి చేసాం ఆశీర్వదించండి అని ప్రజలందరికీ వివరించాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. పేదల సంక్షేమ కోసం పని చేస్తున్న ప్రభుత్వానికి అండగా నిలవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు గింజుపల్లి రమేష్, మండల బిఆర్ఎస్ నాయకులు ఈదుల కృష్ణయ్య, వెంపటి వెంకటేశ్వరావు, జోన్నలగడ్డ శ్రీనివాస్ మట్టపల్లి శ్రీనివాస్ గౌడ్, విశ్వేశ్వరావు, వెంకటరెడ్డి, నారాయణరెడ్డి, అఫ్జల్, చింతలకుంట్ల రాంరెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి మాగి యాకోబు, ఆయా గ్రామాల ఎంపిటిసిలు, సర్పంచులు, గ్రామ శాఖ అధ్యక్షులు, టిఆర్ఎస్ పార్టీ నాయకులు, అన్ని అనుబంధ సంఘాల అధ్యక్ష కార్యదర్శులు, పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలకు గుణపాఠం చెప్పాలి

- సీపీఎం మండల కార్యదర్శి అనంత ప్రకాష్



**పాలకీడు,అక్టోబర్19,మనంన్యూస్ః** కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ, తెలంగాణలో అధికారంలో ఉన్న బీఆర్ఎస్‌కు వచ్చే ఎన్నికల్లో తగిన గుణపాఠం చెప్పాలని సీపీఎం మండల కార్యదర్శి అనంత ప్రకాష్ అన్నారు. మండల కేంద్రంలో గురువారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.... 2018ఎన్నికల సమయంలో ప్రజలకిచ్చిన హామీలను అమలు చేయడంలో కేంద్రరాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా విఫలమైనాయన్నారు. ఈ ఎన్నికల్లో ఓటుహక్కు ద్వారా ప్రజలను మోసగించిన బీజేపీ, బీఆర్ఎస్‌లను ఓడించాలన్నారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ వైస్ చైర్మన్ పగడాల మట్టేష్, ఎంపీటీసీ వెంకటయ్య, నాయకులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే సైదిరెడ్డి విధానాలు నచ్చకే బీఆర్ఎస్ పార్టీకి రాజీనామా

- స్థానిక ప్రజాప్రతినిధులకు గౌరవం లేదు
- మార్కెట్ కమిటీ చైర్మన్ దొంతగాని లక్ష్మమ్మ శ్రీనివాస్, మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు గోపిరెడ్డి



బీఆర్ఎస్‌కు రాజీనామా చేస్తున్న దృశ్యం

**హుజూర్‌నగర్,అక్టోబర్19, మనంన్యూస్:** హుజూర్‌నగర్ నియోజకవర్గ పరిధిలో పలువురు ప్రజాప్రతినిధులు, పార్టీ ముఖ్యనాయకులు వరుసగా బీఆర్ఎస్ పార్టీని వీడుతున్నారు. తాజాగా హుజూర్‌నగర్ మార్కెట్ కమిటీ చైర్మన్ దొంతగాని లక్ష్మమ్మ, మాజీ మున్సిపల్ చైర్మన్ దొంతగాని శ్రీనివాస్, మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, ఎంపీటీసీ ముడెం గోపిరెడ్డి, కౌన్సిలర్లు, వార్డు మెంబర్లు, పీఏసీఎస్ డైరెక్టర్లు వారి అనుచరులు బీఆర్ఎస్ పార్టీని వీడుతున్నట్లు ప్రకటించి వారి రాజీనామ పత్రాలను బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు బడుగుల లింగయ్యయాదవ్‌కు అందజేశారు. ఈ సందర్భంగా మార్కెట్ కమిటీ చైర్మన్ దొంతగాని లక్ష్మమ్మ, శ్రీనివాస్ నివాసంలో గురువారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో వారు మాట్లాడుతూ....ప్రజాప్రతినిధులను ఉత్సవ విగ్రహాలుగా, బానిసలుగా మాత్రమే ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి బావిస్తున్నారని, ఆయన నిరంకుశ నియంతృత్వ విధానాలు నచ్చకనే పార్టీని వీడుతున్నామన్నారు. 2014 నుండి నియోజకవర్గం లో బీఆర్ఎస్ పార్టీ బలోపేతానికి 2018 సాధారణ, 2019 ఉప ఎన్నికలలో ఎమ్మెల్యే సైదిరెడ్డి విజయానికి, ఎంపీ ఎన్నికలలో బీఆర్ ఎస్ పార్టీ అభ్యర్థి విజయానికి ఎంతో కృషి చేసి మెజార్టీ తెచ్చామన్నారు. స్థానిక ఎన్నికలలో మేము విజయం సాధించి ప్రజాప్రతినిధులుగా గెలిచినప్పటికిని ఎన్నుకున్న ప్రజలకు గాని, మమ్మలని నమ్ముకున్న పార్టీ కుటుంబాలకు, శ్రేణులకు ఏమి చేయలేని నిస్సాహయ స్థితిలో ఉన్నామన్నారు. బీఆర్ఎస్ పార్టీలో బానిసలుగా ఉండలేమని బావించి పార్టీకి రాజీనామా చేస్తున్నామని అందరి నిర్ణయం మేరకు త్వరలో ఏ పార్టీలో చేరుతామన్నది తెలియజేస్తామన్నారు. బీఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసిన వారిలో హుజూర్‌నగర్ మార్కెట్ కమిటీ చైర్మన్ దొంతగాని లక్ష్మమ్మ, మాజీ మున్సిపల్ చైర్మన్ దొంతగాని శ్రీనివాస్, మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, ఎంపీటీసీ ముడెం గోపిరెడ్డి,21వ వార్డు కౌన్సిలర్ దొంతగాని పద్మా, మాజీ కౌన్సిలర్ తేజవత్ రవినాయక్, మలిదశ ఉద్యమకారుడు కడియాల రామకృష్ణ, వేపలసింగారం ఉప సర్పంచ్ కర్నే సావిత్రివీరారెడ్డి, వార్డు మెంబర్లు కందూరు శ్రీనివాస్‌రెడ్డి, ఎస్‌కే. బాబు, పోలగాని నాగరాజు, పెద్దారపు హుస్సేనమ్మ, కలవెండి విజయలక్ష్మి, చడపంగు సైదమ్మ, పీఏసీఎస్ డైరెక్టర్లు నందిగామ వెంకటేశ్వర్లు, మాసిరెడ్డి వెంకట్‌రెడ్డి, శివాలయం చైర్మన్ బోగాల కొండారెడ్డి, వారి అనుచరులు ఉన్నారు.

# పోలీస్ అమరవీరుల త్యాగాలు మరువలేనివి: ఎస్పీ



సిబ్బంది వసతిని పరిశీలిస్తున్న ఎస్పీ

**సూర్యాపేట అక్టోబర్ 19 మనం ప్రతినిధి:** పోలీసు అమరవీరుల త్యాగాలు మరువలేనివని ఎస్పీ రాహుల్ హెగ్డే అన్నారు. ఈ నెల 21 పోలీస్ అమర వీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా పోలీస్ ఫ్లాగ్‌డే నిర్వహిస్తున్నట్లు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా అక్టోబర్ 21 సర్దార్ వల్లభాయి పటేల్ జయంతి పురస్కరించుకుని 31 వరకు జాతీయ ఐక్యత దినోత్సవం నిర్వహించ నున్నట్లు పేర్కొన్నారు. ఈ దినోత్సవాన్ని పురస్కరించుకుని విద్యార్థులకు, యువతకు, ఫోటోవిడియో గ్రాఫర్లకు పలు సేవా కార్యక్రమాలు, మూఢనమ్మకాలు, సైబర్ నేరాలు, కమ్యూనిటీ పోలీసింగ్, అత్యవసర పోలీసుల స్పందన, ప్రకృతి వైపరీత్యాలలో పోలీసుల సేవలను పెంపొందించే విధంగా పలు రకాల పోటీలు నిర్వహించనున్నామన్నారు. పోటీల్లో అత్యత్తుమ ప్రతిభ కనబరిచిన వారిని రాష్ట్ర స్థాయిలో చేపట్టే పోటీల్లో అర్హత లభిస్తుంచడంతో పాటు బహుమతులు ఉంటాయని పేర్కొన్నారు.

**పారామిలిటరీ సిబ్బందికి వసతి**

అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా బందోబస్తు నిర్వాహణలో భాగంగా పారామిలిట రీ సిబ్బందికి జిల్లా ఎస్పీ రాహుల్ హెగ్డే పట్టణంలోని ఆర్యవైశ్య భవన్‌లో వసతిని గురువారం పరిశీలించారు. వారికి ఏలాంటి ఇబ్బందిలేకుండా అన్ని వసతులను కల్పించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఆయనతో అధనపు ఎస్పీ నాగేశ్వర్రావు, డీఎస్పీ నాగభూషణం, సిఐ రాజశేఖర్‌లు ఉన్నారు.

# చంద్రబాబు నాయుడు క్షేమంగా భయటకు రావాలని ప్రత్యేక పూజలు



**సంస్థాన్ నారాయణపురం,అక్టొబర్ 19, మనం న్యూస్ :** అక్రమ కేసుల్లో అరెస్టు చేసి రాజమండ్రి సెంట్రల్ జైల్‌లో నిర్బందించిన మాజి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు క్షేమంగా, ఆరోగ్యంగా భయటకు రావాలని కోరుతూ గురువారం మండల కేంద్రంలోని ప్రాచీన శివాలయంలో టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, మునుగోడు నియోజక వర్గ ఇంచార్జీ ఐలయ్య యాదవ్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ నిజాయితీతో 14 సంవత్సరాలు ముఖ్యమం త్రి గా వుండి ప్రజల కోసం నిత్య శ్రమికుడిల కష్టపడి పని చేశాడని తెలుగు రాష్ట్రాల్లో సంపద సృష్టించడంతో లక్షల కోట్ల రూపాయాల సంక్షేమ కార్యక్రమాలు జరుగుతున్నాయంటే చంద్రబాబు నాయుడు కృషి అన్నారు. రాజకీయాలలో హుందాగా ఉండి దేశ ప్రజలకి ఆదర్శంగా ఉన్న చంద్రబాబును అవినీతి కేసుల్లో కుట్ర చేసి ఇరుకించడం దేశ విదేశాలలో నిరసనలు చేస్తుంటే తెలంగాణలో అంక్షలు విధించడం సిగ్గు చేటన్నారు. ఏలాంటి ఆధారాలు లేకున్న 40రోజుల నుండి బయటికి రాకుండా అడ్డుకోని కుట్ర చేస్తున్నారని ఆరోపించారు. ప్రజల దివనెలతో కడిగిన ముత్యమల్లే తిరిగి బయటకు వస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షులు ఏర్పుల సుదర్శన్, మండల ప్రధాన కార్యదర్శి అవ్వరి సుబ్బారావు, మండల ఉపాధ్యక్షులు ముత్యాల విజయ్‌కుమార్, కోలను వేణు గోపాల్‌రెడ్డి, మాజి సర్పంచ్ శ్రీపతి రాంరెడ్డి, నాయకులు నర్రి నర్సింహ్మా, పగిల్ల రవీందర్, వలిగొండ మాధవ్, బొల్లెపల్లి భగవంతు, రాములు, నీళ్ళ జంగయ్య, వావిల్ల సత్తయ్య, శివ, ముత్యాలు, బిక్షపతి, బొంగు జంగయ్య, ఉస్మాన్, మంగ నర్సింహ్మా, జనార్ధన్, అంజయ్య,తదితరులు పాల్గోన్నారు.


# గర్భిణీలకు న్యూట్రేషన్ కిట్ అందజేత



కిట్లను అందజేస్తున్న దృశ్యం

**తిరుమలగిరి, అక్టోబర్19(మనం న్యూస్):** స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో గర్భిణీ స్త్రీలకు న్యూట్రిషన్ కిట్లను 50మందికి గురువారం పంపిణీ చేశారు. ఈసందర్బంగా జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కోటాచలం మాట్లాడుతూ గర్భిణీలు విధిగా ఆరోగ్య పరీక్షలు చేసుకోవాలని ప్రభుత్వం ఇచ్చే న్యూట్రిషన్ కిట్లను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ప్రతి రోజు ఉదయం, సాయంత్రం వేళ వ్యాయామం చేయడం వల్ల సహజ కాన్పు అవుతారని తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రిలో సహజ కాన్పు కావాలని కోరారు. ఈకార్యక్రమంలో డాక్టర్ మల్లెల వందన, సీహెచోవో మాలోతు బిచ్చునాయక్, సూపర్‌వైజర్ రామచంద్రు, స్వరూపకుమారి, పల్లె దవాకానా డాక్టర్లు ఆరోగ్య సిబ్బంది, ఆశకార్యకర్తలు, గర్భిణీలు పాల్గొన్నారు. ఆనంతరం ఆరోగ్య సిబ్బంది ప్రాథమిక కేంద్రంలో బతుకమ్మ పండుగ సంబరాలు నిర్వహించారు.

# శ్రీ వనదుర్గాదేవి అలంకరణలో అమ్మవారు



**హుజూర్‌నగర్,అక్టోబర్19,మనంన్యూస్:** దేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా పట్టణంలోని కనకదుర్గ దేవాలంయలో గురువారం అమ్మవారిని శ్రీ వనదుర్గాదేవిగా అలంకరించి అమ్మవారికి పంచామృతాలతో అభిషేకాలు, ప్రత్యేక పూజలు, కుంకుమార్చన పూజలు నిర్వహించారు. ప్రధాన అర్చకులు నరగిరినాథుని రంగబట్టాచార్యలు ఆధ్వర్యంలో నిర్వహించిన పూజల్లో ఆలయ కమిటీ అధ్యక్షులు బాచిమంచి కొండయ్య- అనంతలక్ష్మి దంపతులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు. సరస్వతి దేవాలయంలో... పట్టణంలోని టీచర్స్ కాలనీలో వేంచేసి ఉన్న జ్ఞానసరస్వతి దేవాలయంలో అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించి పంచామృతాలతో అభిషేకాలు, ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ పొట్టుముత్తు సోమలక్ష్మి దయనంద్, భక్తులు పాల్గొన్నారు.

# జనచైతన్య ట్రస్ట్ ఆధ్వర్యంలో రక్తదానం



**హుజూర్‌నగర్,అక్టోబర్19, మనంన్యూస్:** పట్టణంలోని ఓ ఆసుపత్రిలో మహిళకు ఏ పాజిటీవ్ రక్తం అత్యవసరం కాగా గురువారం జనచైతన్య ట్రస్ట్ నిర్వహకులు వంశీ, పారా సాయి, శివశంకర్‌లకు తెలుపగా తక్షణమే స్పందిచి బ్లడ్‌డోనర్ కటారి లిఖిత్ తో మాట్లాడి హస్పిటల్ వద్దకు వెళ్ళి ఏ పాజిటివ్ రక్తదానం చేయడం జరిగింది. జనచైతన్య ట్రస్ట్ తరుపున రక్తదానం చేయడం పట్ల ట్రస్ట్ సభ్యులు లిఖిత్‌ను అభినందించారు. ఈ సందర్భంగా జనచైతన్య ట్రస్ట్ నిర్వహకులు పినపారాళ్ళ వంశీ, సాయి, శివశంకర్‌లు వమాట్లాడుతూ... రక్తదానం ప్రాణదానంతో సమానామని, ప్రతివ్యక్తి సంవత్సరానికి 3సార్లు రక్తదానం చేయవచ్చు అన్నారు. రక్తం అవసరం ఉన్న వారికి జనచైతన్య బ్లడ్ డోనేషన్ టీం అన్ని వేళల అందుబాటులో ఉంటుందని తెలిపారు. ప్రతిఒక్కరూ రక్తందానం చేయాలని కోరారు.

# బిఆర్ఎస్ సీనియర్ నాయకుడు కాంగ్రెస్‌లోకి



**సూర్యాపేట టౌన్ అక్టోబర్ 19 మనం న్యూస్:** మాజీ కౌన్సిలర్, బిఆర్ఎస్ సీనియర్ నాయకుడు తండు శ్రీనివాస్ గౌడ్ ఆ పార్టీకి రాజీనామా చేసి గురువారం కాంగ్రెస్ పార్టీ టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పటేల్ రమేష్ రెడ్డి సమక్షంలో చేరారు. ఈ సందర్భంగా శ్రీనివాస్‌గౌడ్‌కు పార్టీ కండువ కప్పి పార్టీలోకి ఆహ్వానించాడు.

# బిసిలకు కాంగ్రెస్ పార్టీ 34 టికెట్లు ఇవ్వాలి

**సూర్యాపేట టౌన్ అక్టోబర్ 19 మనం న్యూస్:** రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ బిసిలకు 34 అసెంబ్లీ టికెట్లను ఇవ్వాలని పిసిసి ఓబిసి వైస్ చైర్మన్ తండు శ్రీనివాస్ యాదవ్ అన్నారు. గురువారం ఆయన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఉదయ్‌పూర్‌లో ఇచ్చిన డిక్లరేషన్ ప్రకారమే ప్రతి పార్లమెంట్ నియోజకవర్గం పరిధిలో బిసిలకు రెండు చోప్పున అసెంబ్లీ టికెట్ కాంగ్రెస్ పార్టీ కేటాయించాలన్నారు. అంతేకాకుండా ఎప్పటి నుంచో పార్టీని నమ్ముకుని పార్టీ అభివృద్ధికి తోడ్పాటును అందిస్తున్న నాయకులు, కార్యకర్తలను పార్టీ అధినేతలు గుర్తించాలన్నారు. ఉమ్మడి నల్లగొండ, ఖమ్మం, మహబుబాబాద్ జిల్లాలలో బిసిలకు టికెట్‌ను ఇవ్వలేదని, బిసిలకు టికెట్ ఇవ్వకపోతే రాష్ట్రంలో అత్యధికంగా ఉన్న బిసిల వద్దకు వెళ్లి ఓట్లు ఎలా అడగాలని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఓబిసి సెల్ నాయకులు బెంజారపు రమేష్‌గౌడ్, గుంటి సైదులు, గోపినాథ్, నర్సయ్య తదితరులు పాల్గోన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం



ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభిస్తున్న తహసిల్దార్

**తిరుమలగిరి, అక్టోబర్19(మనం న్యూస్):** వానకాలం సీజన్ ధాన్యం కొనుగోలుచేయడానికి సెర్ప్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని తహసిల్దార్ రమణారెడ్డి గురువారం ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు తమ ధాన్యాన్ని శుభ్రం చేసుకొని కేంద్రాలకు తీసుకొచ్చి ప్రభుత్వ మద్దతు ధర క్వింటాలకు ఏ గ్రేడ్ రూ. 2203లు బి గ్రేడ్ రూ. 2183లు పొందాలని కోరారు. రైతులకు ఇబ్బంది కలగకుండా ధాన్యం కొనుగోలు చేయాలని చెప్పారు. కేంద్రం నిర్వహకులు ఎన్నికల కోడ్ నిబంధనలు అనుసరించి పనిచేయాలని కోరారు. ఈకార్యక్రమంలో ఏపీఎం సైదయ్య, సీసీలు యాదయ్య, విజయలక్ష్మి, ఎఈవో వెంకట్‌రెడ్డి, వివోఏ సంధ్య, రైతులు పాల్గొన్నారు.

## 29న తిరుమలగిరిలో జరిగే సీఎం కేసీఆర్ సభను విజయవంతం చేయాలి



సమావేశంలో మాట్లాడుతున్న సోమేష్‌గౌడ్

**జాజిరెడ్డిగూడెం, అక్టోబర్19(మనం న్యూస్):** ఈనెల 29న తిరుమలగిరిలో జరిగే సీఎం కేసీఆర్ సభను విజయవంతం చేయాలని బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు గుండగాని సోమేష్‌గౌడ్, ఎంపీపీ మన్నె రేణుకలక్ష్మినర్సయ్యయాదవ్ అన్నారు. గురువారం రామన్నగూడెం ఫంక్షన్‌హాల్‌లో బీఆర్ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ తిరుమలగిరిలో జరిగే కేసీఆర్ సభకు కార్యకర్తలు, నాయకులు అధిక సంఖ్యలో తరలిరావాలని కోరారు. ఈకార్యక్రమంలో బీఆర్ఎస్ జిల్లా నాయకులు మొరిశెట్టి ఉపేందర్, వివిధ గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## రైతులు నాణ్యమైన ధాన్యం తీసుకొచ్చి మద్దతు ధర పొందాలి



కొనుగొలు కేంద్రాలను ప్రారంభిస్తున్న తహసిల్దార్

**జాజిరెడ్డిగూడెం, అక్టోబర్19(మనం న్యూస్):** రైతులు నాణ్యమైన ధాన్యం తీసుకొచ్చి మద్దతు ధర పొందాలని తహసిల్దార్ జక్కిడి శ్రీనివాస్‌లు అన్నారు. గురువారం జాజిరెడ్డిగూడెం, అర్వపల్లి, పర్సాయపల్లితో పాటు పలు గ్రామాలల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు తమ ధాన్యాన్ని శుభ్రం చేసుకొని కేంద్రాలకు తీసుకొచ్చి ప్రభుత్వ మద్దతు ధర క్వింటాలకు ఏ గ్రేడ్ రూ. 2203లు బి గ్రేడ్ రూ. 2183లు పొందాలని కోరారు. కేంద్రం నిర్వహకులు ఎన్నికల కోడ్ నిబంధనలు అనుసరించి పనిచేయాలని కోరారు. ఈకార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి శశిధర్‌రెడ్డి, ఏపీఎం మల్లేష్, సీసీలు నగేష్, చందు, పద్మా, రైతులు, నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

## హుజూర్‌నగర్‌లో భారీ మెజార్టీతో గెలుస్తా

- ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి
- ప్రజా ఆశీర్వాధసభ ను విజయవంతం చేయాలి
- సీఎం సభాస్థలం, హెలిప్యాడ్ స్థలాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే సైదిరెడ్డి



పరిశీలిస్తున్న ఎమ్మెల్యే సైదిరెడ్డి

**హుజూర్‌నగర్,అక్టోబర్19,మనంన్యూస్:** ఈనెల 31న హుజూర్‌నగర్ నియోజకవర్గ కేంద్రంలో రామస్వామి గట్టు రోడ్డులో ఏర్పాటు చేయనున్న సీఎం కేసీఆర్ ప్రజా ఆశీర్వాధసభను విజయవంతం చేయాలని ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి అన్నారు. గురువారం బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు ముఖ్యనాయకులతో కలిసి ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి సభస్థలి, హెలిప్యాడ్ స్థలాన్ని పరిశీలించారు. వచ్చే ఎన్నికల్లో మళ్ళీ బీఆర్ఎస్ పార్టీ గెలిచి హ్యాట్రిక్ విజయం సాధిస్తుందన్నారు. హుజూర్‌నగర్ నియోజకవర్గంలో భారీ మెజార్టీతో గెలుస్తానన్నారు. ఈ నెల 31న జరిగే సీఎం ఆశీర్వాధ సభకు బీఆర్ ఎస్ ప్రజాప్రతినిధులు, శ్రేణులు అధిక సంఖ్యలో హజరై విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ఎన్నికల ఇంచార్జ్ తిప్పన విజయసింహారెడ్డి, సీఐ రామలింగారెడ్డి, జెడ్పీటీసీ కొప్పుల సైదిరెడ్డి, పట్టణ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు చిట్యాల అమర్‌నాథ్‌రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కడియాల వెంకట్‌రెడ్డి, కౌన్సిలర్లు, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, ముఖ్యనాయకులు పాల్గొన్నారు.

## కేసీఆర్ పాలన తెలంగాణ రాష్ట్రానికి శ్రీరామరక్ష

- కోదాడలో మరోసారి గులాబీ జెండా ఎగరడం ఖాయం



మాట్లాడుతున్న బొల్లం మల్లయ్యయాదవ్

**నడిగూడెం, అక్టోబర్19(మనం న్యూస్):** సీఎం కేసీఆర్ పాలన తెలంగాణ రాష్ట్రానికి శ్రీరామరక్ష అని కోదాడ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి బొల్లం మల్లయ్యయాదవ్ అన్నారు. గురువారం మండల కేంద్రంలో గల ఫంక్షన్‌హాల్ నందు మండలంలోని అన్ని గ్రామాలకు సంబంధించిన బూత్ కమిటీ ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు. సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ బీఆర్ఎస్ గెలుపు కోసం గ్రామ స్థాయి నుంచి ప్రతి కార్యకర్త సైనికుల్లా పని చేయాలి ఆయన పిలుపునిచ్చారు. కోదాడ గడ్డపై మరోసారి గులాబీ జెండా ఎగరడం ఖాయం అన్నారు. నియోజకవర్గ అభివృద్ధి పథంలో దూసుకపోతుందనానరు. సీఎం కేసీఆర్ నిరుపేదలకు కావాల్సిన అనేక సంక్షేమ పథకాల రూపంలో అందజేస్తున్నారని రైతులు సంక్షేమమే సీఎం కేసీఆర్ ధ్యేయం అన్నారు. రైతులు పండించిన ప్రతి గింజను రాష్ట్ర ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని తెలిపారు. గతంలో 200 ఉన్న పెన్షన్‌ను స్వరాష్ట్రంలో 2016 చేసిన ఘనత ముఖ్యంత్రికే దక్కుతుందని గత పాలకులకు ఇలాంటి పథకాలు అమలు చేయాలనే సోయి కూడా లేదన్నారు. పేదల సంక్షేమం కొనసాగా లంటే మళ్లీ కేసీఆర్ రావాలని చెప్పారు. ప్రజల మనసులో కేసీఆర్ ఉన్నారన్నారు. అభివృద్ధి చేశాం ఆశీర్వదించండిని ప్రజలందరికి వివరించాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్ష, కార్యదర్శి, ప్రజా ప్రతినిధులు, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు, అన్ని గ్రామాల గ్రామశాఖ అధ్యక్ష కార్యదర్శులు, బూత్ లెవల్ నాయకులు పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## తక్కలపల్లి గ్రామంలో వైభవంగా సాగుతున్న దుర్గాదేవి పూజలు



### భవాని దీక్షతో భక్తి భావం చాటుతున్న యువకులు

**చింతపల్లి అక్టోబర్ 19 (మనం న్యూస్):** నల్లగొండ జిల్లా చింతపల్లి మండలం తక్కల్లపల్లి గ్రామంలో శ్రీ దుర్గాదేవి ఉత్సవాల సందర్భంగా భక్తులు వైభవంగా పూజలు నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయ సమీపంలో ఏర్పాటు చేసిన దుర్గాదేవికి గ్రామంలో ఉండే భక్తులు అత్యంత వైభవంగా పూజలు నిర్వహిస్తున్నారు. యువకులు, చిన్నారులు అమ్మవారి దీక్ష తీసుకుని భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించి భక్తి భావం పొందుతున్నారు. విచ్చేసిన భక్తులకు తీర్థ ప్రసాదం పంపిణీ చేస్తున్నారు. దీంతో గ్రామంలో ఒకసారిగా సందడి వాతావరణం నెలకొంటుంది. సాయంకాలం వేళలో మహిళలు కోలాటంతో పాటు బతుకమ్మ వేడుకలు నిర్వహిస్తున్నారు. యువకులు బ్రహ్మచర్య దీక్ష తీసుకొని ఆధ్యాత్మికత పెంపొందిస్తున్నారు. ఈ కార్యక్రమంలో ముద్దం రవీందర్ గౌడ్, పోతగోని రామస్వామి గౌడ్, భవాని కమిటీ సభ్యులు కర్రె మాణిక్యం, సిరసవాడ జగన్, పందుల జగదీష్ గౌడ్,మన్నెగోని నాగరాజు, ముద్దం యాదయ్య, ఆనంద్, పోతగోని శివకుమార్, జగన్, శివ ప్రసాద్, వంగూరి వెంకటేష్ పాల్గొన్నారు.

## ఎక్సైజ్- సివిల్ పోలీసు శాఖల ఆధ్వర్యంలో దాడులు

- 60లీటర్ల సారా, బెల్లంవాష్ స్వాధీనం
- 3గురిపై కేసు నమోదు



**హుజూర్‌నగర్,అక్టోబర్19,మనంన్యూస్:** నియోజకవర్గ పరిధిలోని హుజూర్‌నగర్ ఎక్సైజ్ సిబ్బంది, మఠంపల్లి మండలం పోలీసు శాఖ, సూర్యాపేట,నల్గొండ ఎన్‌ఫోర్స్‌మెంట్ సిబ్బంది మండల పరిధిలోని బిల్యానాయక్‌తండా, కొత్తతండా, రామచంద్రాపురం తండా, సుల్తాన్‌పూర్ తండాలలో నాటుసారా స్థావరాలపై విస్తృత దాడులు నిర్వహించారు. ఈ దాడులలో 60లీటర్ల నాటుసారా, 3వేల లీటర్ల బెల్లంవాష్, 3మోటర్ సైకిళ్ళను స్వాధీనం చేసుకుని 3గురిపై కేసు నమోదు చేశారు. మేళ్ళచెర్వు మండల హేమ్లాతండా నుండి టీవీఎస్ఎక్స్ఎల్ వాహనంపై సరఫరా చేస్తున్న 10లీటర్ల నాటుసారాను స్వాధీనం చేసుకున్నారు. దాడులు నిర్వహిస్తున్న సమయంలో అడ్డుకున్న ఇద్దరు మహిళలపై కేసు నమోదు చేసి వారిపై సెక్షన్ 50ఏ చట్టం క్రింద అరెస్టు చేశామన్నారు. ఈ దాడులలో ఎక్సైజ్ సీఐ నాగార్జునరెడ్డి, మఠంపల్లి ఎస్ఐ బాలకృష్ణ, ఎక్సైజ్ ఎస్ఐలు జగన్‌మోహన్‌రెడ్డి, దివ్య, వెంకన్న, సిబ్బంది రవి, నాగరాజు, ధనుంజయ, నాగయ్య, నరేష్, ప్రవీణ్‌లు పాల్గొన్నారు.

## ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభించిన కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి వేముల వీరేశం



**నకిరేకల్, అక్టోబర్ 19,(మనం న్యూస్):** నకిరేకల్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి మాజీ ఎమ్మెల్యే వేముల వీరేశం నకిరేకల్ పట్టణంలోని శ్రీశ్రీశ్రీ కనకదుర్గమ్మ అమ్మవారి దేవాలయం నందు కుటుంబ సమేతంగా ప్రత్యేక పూజలు నిర్వహించి,తన ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభించారు. అనంతరం పట్టణ కేంద్రంలో గల వర్తక వ్యాపారులతో కాంగ్రెస్ పార్టీకి ఓటు వేయాలని ఆయన అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో వివిధ మండలాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, స్థానిక కౌన్సిలర్లు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## అంగన్వాడి కేంద్రాల బలోపేతానికి కృషి: ఐసిడిఎస్ సూపర్వైజర్ జ్ఞానేశ్వరి

**చింతపల్లి అక్టోబర్ 19 (మనం న్యూస్):** అంగన్వాడి కేంద్రాల బలోపేతానికి కృషి చేస్తానని ఐసిడిఎస్ సూపర్వైజర్ జ్ఞానేశ్వరి పేర్కొన్నారు. నల్లగొండ జిల్లా చింతపల్లి మండలం ఉమాపురం గ్రామంలోని అంగన్వాడీ కేంద్రంలో అక్షరాభ్యాస కార్యక్రమం గురువారం నిర్వహించారు. ఈ మేరకు ఆమె మాట్లాడుతూ కేంద్రాలకు వచ్చే చిన్నారులకు పౌష్టికాహారం సక్రమంగా అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ రొక్కం సుజాత , అయా రాములమ్మ, పాల్గొన్నారు.



# మాట తప్పని మడమతిప్పని నేత ముఖ్యమంత్రి కేసీఆర్

- ఆలేరులో అభివృద్ధి సంక్షేమ పథకాలే ఎమ్మెల్యే గొంగిడి సునీతను గెలిపిస్తాయి
- స్కాములు అంటేనే కాంగ్రెస్
- డిసిసిబి చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి





**యాదగిరిగుట్ట, అక్టోబర్ 19 (మనం న్యూస్)** ఎన్నికల ముందు ఏ హామీ ఇచ్చిన హామీలను అమలు చేయడమే కాకుండా ప్రజల అవసరాల కోసం ఇతర పథకాలను కూడా అమలు చేస్తూ మాట తప్పని మడమ తిప్పని నేత ముఖ్యమంత్రి కేసీఆర్ అని టెస్కాబ్ వైస్ చైర్మన్ డిసిసిబి చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి అన్నారు. గురువారం గొంగిడి నిలయంలో గుండాల, శారాజుపేట, మాసంపల్లి గ్రామాలకు చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు బీఆర్ఎస్ పార్టీలో చేరారు. వారికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన అనంతరం ఆయన మాట్లాడుతూ దేశంలోనే ఏ రాష్ట్రంలో అమలు కానటువంటి సంక్షేమ అభివృద్ధి పథకాలు తెలంగాణలోనే అమలవుతున్నాయని అన్నారు. మిషన్ కాకతీయ మిషన్ భగీరథలతో పాటు కాళేశ్వరం మల్లన్న సాగర్ గంధ మల్ల రిజర్వాయర్లను పూర్తిచేసి కోటీ ఎకరాల మాగానిగా తెలంగాణను తయారు చేశారని ఎక్కడ చూసినా ఆకు పచ్చదనంతో తెలంగాణ కనబడుతుందని రైతులు ఆర్థికంగా ఎదిగారని అన్నారు. టీఎస్ఐ పాస్ ద్వారా తెలంగాణ లో పారిశ్రామిక అభివృద్ధిని చేశారని దీంతో ఎన్నో వేల కోట్ల రూపాయల పెట్టుబడులు తెలంగాణలో పెడుతున్నారని లక్షల మంది నిరుద్యోగులకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు లభిస్తున్నాయని అన్నారు. అభివృద్ధి సంక్షేమ పథకాలు కులమతాలకతీతంగా సబండ వర్గాలకు ప్రతి ఇంటికి అందుతున్నాయని అన్నారు. కోట్ల రూపాయలతో ఆలేరు నియోజకవర్గాన్ని ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్రెడ్డి అభివృద్ధి చేశారని ఇంకా చేయాల్సిన అవసరం ఉన్నదని దీనికోసం ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డిని 50 వేల ఓట్ల పైచిలుకు ఓట్ల తో గెలిపించుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరి పైన ఉన్నదని అన్నారు. నియోజకవర్గంలో కరుడు గట్టిన కాంగ్రెస్,బీజేపీ పార్టీల నాయకులు బీఆర్ఎస్ పార్టీలో చేరుతున్నారని ఇతర పార్టీ నాయకులు బీఆర్ఎస్ పార్టీలో చేరుతున్నారని ముఖ్యంగా యువత టబీఆర్ఎస్ వైపు చూస్తుందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ నుండి బీఆర్ఎస్ పార్టీలో చేరిన నాయకులు కళ్లెం తిరుమలేష్ పుట్టల శేఖర్ దయ్యాల సుధాకర్ గడ్డం బాబు యాదయ్య పాలడుగు నరసయ్య ఎర్ర శ్రీధర్ మెలిపెద్ది సాగర్ రెడ్డి ఆలకుంట్ల శ్రీకాంత్ ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు. దయ్యాల మురళి కళ్లెం తిరుమల శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## బీబీనగర్లో ఎమ్మెల్యే సతీమణి ఇంటింటి ప్రచారం



**బీబీనగర్: అక్టోబర్19, (మనం న్యూస్):** బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా నిలబడిన పైళ్ల శేఖర్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరుతూ ఆయన సతీమణి వనిత మండల కేంద్రంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలతో మమేకమై నియోజకవర్గంలో బీఆర్ఎస్ పార్టీ నేతృత్వంలో కొనసాగుతున్న అభివృద్ధి పనులపై అవగాహన కల్పించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం మహిళలకు ఎల్లవేలలా అండగా ఉంటుందని తెలిపారు. తన భర్తకు హ్యాట్రిక్ విజయాన్ని చేకూర్చి అసెంబ్లీకి పంపాలని కోరారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ గోలి ప్రణీతాపింగల్ రెడ్డి, సర్పంచ్ మల్లగారి భాగ్యలక్ష్మి శ్రీనివాస్, బీఆర్ఎస్ పార్టీ మహిళా విభాగం నాయకులు గాదె కవిత, మండల కన్వీనర్ పిట్టల శ్యామల, కట్ట బాలమణి, మూడావత్ వాణి, పట్టణ శాఖ అధ్యక్షుడు నారగోని మహేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## భక్తి శ్రద్ధలతో దుర్గామాత మహాచండీ హోమం పాల్గొన్న ఎమ్మెల్యే సతీమణి పైళ్ల వనిత రెడ్డి



**బీబీనగర్: అక్టోబర్19, (మనం న్యూస్) :** మండల కేంద్రంలోని శ్రీ వేణుగోపాల స్వామి ఆలయ ప్రాంగణంలో నెలకొల్పిన దుర్గామాత మండపం వద్ద గురువారం ఉత్సవ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో వేదమంత్రాల వంత్రోత్సవాలతో మహాచండీ హోమం నిర్వహించారు. అనంతరం దాచేపల్లి సోమయ్య గుప్తా, కుమారులు కిరణ్ కుమార్, సంతోష్ కుమార్ గుప్తాల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ఎమ్మెల్యే సతీమణి పైళ్ల వనిత రెడ్డి చేతుల మీదుగా ప్రారంభించారు. ఉత్సవ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో వనితను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ గోలి ప్రణీతాపింగల్ రెడ్డి, సర్పంచ్ మల్లగారి భాగ్యలక్ష్మి శ్రీనివాస్, అన్నంపట్ల సర్పంచ్ బొక్క వసుమతి జైపాల్ రెడ్డి, ఉత్సవ కమిటీ సభ్యులు, యువజన సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కోదాడలో స్వాతి వైద్యశాలను ప్రారంభించిన ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్



**కోదాడ,అక్టోబర్ 19మనం న్యూస్:**కోదాడ పట్టణంలో సత్వర వైద్య సేవలు అందుబాటులోకి తేవడం అభినందనీయమని కోదాడ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ అన్నారు.గురువారం కోదాడ పట్టణంలోని హుజూర్నగర్ రోడ్డులో డాక్టర్ సుబ్బారావు వైద్యశాల ఎదురుగా నూతనంగా ఏర్పాటు చేసిన స్వాతి హాస్పిటల్లో వారు ప్రారంభించి మాట్లాడారు. కోదాడ ప్రాంత ప్రజలు సుదూర నగరాలకు వెళ్లకుండా అందుబాటులో కార్పొరేట్ వైద్య సేవలు అందుబాటులోకి చేస్తున్న కోదాడ ప్రాంత వైద్యులను అభినందించారు.ఆపద సమయంలో వ్యాపార దృక్పథంతో కాక సేవా దృక్పథంతో వైద్య సేవలు అందించి ప్రజల ప్రాణాలు కాపాడాలని వైద్యులను సూచించారు. వైద్య వృత్తి ఎంతో పవిత్రమైందని కొనియాడారు. స్వాతి వైద్య శాల ఏర్పాటు చేసిన వైద్యులు డాక్టర్ నర్సింగ్ రంజిత్,డాక్టర్ స్వాతి జ్యోతిర్మయి లను వారు అభినందించారు. వైద్యశాలలో అందుబాటులో ఉండే సౌకర్యాలను డాక్టర్లను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా వైద్యశాల యాజమాన్యం ఎమ్మెల్యే లను ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ శ్రీపతి రెడ్డి,డాక్టర్ ప్రమీల,డాక్టర్ ఏ రామారావు,డాక్టర్ ప్రసాద్,డాక్టర్ సురేష్,డాక్టర్ శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మండల సర్వసభ్య సమావేశం




**మాడుగుల పల్లి అక్టోబర్ 19 ( మనం ప్రతినిధి )** మండల పరిషత్ కార్యాలయంలో గురువారం స్థానిక ఎంపీపీ పోకల శ్రీవిద్యరాజు అధ్యక్షతన నిర్వహించారు. ఎంపీపీ శ్రీ విద్యా రాజు మాట్లాడుతూ మండలంలో ఎలాంటి సమస్యలు ఉన్న తన దృష్టికి తీసుకురావాలని అధికారులను ప్రజా ప్రతినిధులను సూచించారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ సూది రెడ్డి సుమలత శ్రీనివాస్ రెడ్డి, సర్పంచులు ఫోరం అధ్యక్షుడు మారుతి వెంకట్ రెడ్డి, అలుగుబెల్లి గోవిందరెడ్డి, యాతం లక్ష్మీ నరేందర్ రెడ్డి , ఆగా అఫ్జల్ , పోరెడ్డి కోటిరెడ్డి, ఎంపీటీసీలు జిల్లా రేణుక ఎల్లయ్య, కొత్త దశరథ, కత్తి కనక రెడ్డి అధికారులు పిఆర్ఏఈ రాచూరి నరేష్, ఎంపీడీవో జితేందర్ రెడ్డి, ఏపిఓ శ్రీనివాసరెడ్డి, ఏవో సైదా నాయక్, ఐసిడిఎస్ సూపర్వైజర్ నాగమణి, రజిని, కరెంటు ఏఈ మణిదీప్ , తదితరులు పాల్గొన్నారు.

# అల్వాలపురం గ్రామంలో గడపగడపకు బిఆర్ఎస్, మల్లన్న

- కార్యక్రమంలో ఎంపీపీ చింతా కవితా రాదారెడ్డి.



**కోదాడ,అక్టోబర్ 19మనం న్యూస్:** మండల పరిధిలోని అల్వాలపురం గ్రామంలో గడపగడపకు బిఆర్ఎస్ గడపగడపకు మల్లన్న కార్యక్రమంలో భాగంగా బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి బొల్లం మల్లయ్య యాదవ్ గెలుపుని కాంక్షిస్తూ స్థానిక ఆంజనేయ స్వామి, శివాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రచారాన్ని ప్రారంభించిన ఎంపీపీ చింతా కవితా రాదారెడ్డి.ఈ సందర్భంగా ఎంపీపీ చింతా కవితా రాదారెడ్డి మాట్లాడుతూ దేశం గర్వించేలా సంక్షేమ పథకాలు అమలు చేస్తూ ఆదర్శంగా తెలంగాణ రాష్ట్రాన్ని తీర్చిదిద్దుతున్న దార్శనికుడు సీఎం కేసీఆర్ పాలనకు ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారని హ్యాట్రిక్ సీఎం గా కేసీఆర్ చరిత్ర సృష్టించబోతున్నారని ప్రజలంతా ముక్త కంఠంతో సీఎం కేసీఆర్ పాలన మళ్లీ రావాలని నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపిన ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ గారే మళ్లీ రావాలని కోరుకుంటున్నారని అన్నారు.బిఆర్ఎస్ మేనిఫేస్టో ప్రజల మేనిఫేస్టో అని ప్రజారంజక పాలన అందిస్తున్న ప్రభుత్వాన్ని ప్రజలు నిండుమనసుతో దీవించాలని అదేవిధంగా నియోజకవర్గ ప్రజలు తన కుటుంబ సభ్యులుగా భావించి నిత్యం ప్రజల్లోనే ప్రజలతోనే ఉంటున్నారని రాజకీయ టూరిస్టులు ఇక్కడ గెలిచి ఎక్కడో ఉంటూ ఆస్తులు సంపాదించడం తప్ప ప్రజలకు అందుబాటులో ఉండేది లేదు వారిని కలవాలంటే 10 వేలు ఖర్చుపెట్టుకుని అక్కడకు వెళ్ళితే కలుస్తారన్న నమ్మకం లేదు కానీ మన మల్లన్న కూతవేటు దూరంలో ఉంటూ నిత్యం ప్రజలతోనే ఉంటున్నారు ఆటో దిగితే నేరుగా మల్లన్ననే కలవచ్చు.ఇక్కడే ఉండి అన్నగా తమ్ముడిగా కొడుకుగా మన ఇంటివాడుగా ఉంటున్న మల్లన్నకు అండగా ఉండాలని కారు గుర్తుపై మీ అమూల్యమైన ఓటు వేసి సీఎం కేసీఆర్ ని,బిఆర్ఎస్ పార్టీని,బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి బొల్లం మల్లయ్య యాదవ్ ని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, మండల పార్టీ కమిటీ,సమన్వయ కమిటీ,గ్రామశాఖ,అనుబంధ సంఘాల నాయకులు,కార్యకర్తలు,అభిమానులు,మాజీ ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## సాగర్ బార్డర్ చెక్పోస్ట్లో నగదు పట్టివేత




**నాగార్జునసాగర్ అక్టోబర్ 19 మనం న్యూస్** విజయపురి టౌన్ పరిధిలోని తెలంగాణ ఆంధ్ర సరిహద్దు చెక్పోస్ట్ వద్ద 19వ తేదీ ఉదయం 9:30 కు చీరాలకు చెందిన వెంకట బుచ్చేశ్వరరావు వద్ద నుండి 1,50,000 సరిహద్దు బార్డర్ లో చెక్ పోస్ట్ వద్ద తనిఖీలు చేస్తుండగా బయట పడినట్టు వాటి సరియైన ఆధారాలు లేనందున వాటిని సీజ్ చేసినట్లు స్థానిక ఎస్సై సంపత్ గౌడ్ తెలిపారు.

## శ్రీశ్రీశ్రీ కనకదుర్గ అమ్మవారు 9వ వార్షికోత్సవం



**సూర్యాపేట టౌన్ అక్టోబర్ 19 మనం న్యూస్:** కనకదుర్గమ్మ అమ్మవారి సన్నిధిలో ఈరోజు పూజలు నిర్వహించి అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. కార్యక్రమంలో గుర్రం సత్యనారాయణరెడ్డి గారు భాను పూరి భవన నిర్మాణ కార్మిక సంఘం అధ్యక్షులు కుర్ర నరసయ్య యాదవ్ రెండో వార్డు కౌన్సిలర్ మామిడి గౌరయ్య రెండో వార్డు అధ్యక్షులు పిట్టల మహేందర్ చివేముల సింగిల్ విండో వైస్ చైర్మన్ కుర్ర సైదులు యాదవ్ పోరెడ్డి భరత్ రెడ్డి యువకులు దుర్గామాత కమిటీ మరియు మహిళలు గ్రామ ప్రజలందరూ పాల్గొన్నారు.

## గాయత్రి పీఠం ఆధ్వర్యంలో వైభవంగా కొనసాగుతున్న పూజలు



**చింతపల్లి అక్టోబర్ 19(మనం న్యూస్):** చింతపల్లి మండలం వెంకటేశ్వరనగర్ (మాల్) గాయత్రి పీఠం ఆధ్వర్యంలో శరన్నవ రాత్రి ఉత్సవాలు వైభవంగా నిర్వహిస్తున్నారు. గాయత్రి పీఠం వ్యవస్థాపకులు బ్రహ్మశ్రీ క్రొవ్విడి సాయిబాబా శాస్త్రి నేతృత్వంలో దుర్గాదేవి(శ్రీ లలితా దేవి) అలంకరణ తరుణంలో గురువారం శాస్త్రోక్తంగా పూజలు నిర్వహిస్తున్నారు. ఈ మేరకు ఆయన మాట్లాడుతూ సమాజంలోని ప్రతి ఒక్కరు ఆధ్యాత్మిక చింతన కలిగి ఉండాలని పేర్కొన్నారు. హిందూ ధర్మ పరిరక్షణ కోసం అందరు కృషి చేయాలన్నారు.

## ఘనంగా బొక్క వసుమతి జైపాల్ రెడ్డి జన్మదిన వేడుకలు

### పాల్గొన్న ఎమ్మెల్యే సతీమణి పైళ్ల వనిత రెడ్డి



**బీబీనగర్:అక్టోబర్19, (మనం న్యూస్):** మండలంలోని అన్నంపట్ల గ్రామ సర్పంచ్ బొక్క వసుమతి జైపాల్ రెడ్డి జన్మదిన వేడుకలు బీఆర్ఎస్ పార్టీ మండల కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. వేడుకల్లో ఎమ్మెల్యే సతీమణి పైళ్ల వనిత రెడ్డి పాల్గొని కేకును కట్ చేయించి, శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ గోలి ప్రణీతాపింగల్ రెడ్డి, సర్పంచ్ మల్లగారి భాగ్యలక్ష్మి శ్రీనివాస్, మార్కెట్ కమిటీ మాజీ చైర్ పర్సన్ కొలను లావణ్య దేవెందర్ రెడ్డి, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు ఆకుల ప్రభాకర్, మండల అధ్యక్షుడు రాచమల్ల శ్రీనివాసులు, ప్రధానకార్యదర్శి చింతల సుదర్శన్ రెడ్డి, మహిళా విభాగం నాయకులు గాదె కవిత, పిట్టల శ్యామల, కట్ట బాలమణి, సర్పంచులు గుండెబోయిన రమేష్ యాదవ్, పిష్క లక్ష్మీ లక్ష్మీనారాయణ, ఆవుర్ల పద్మ శ్రీశైలం, ఉపసర్పంచులు బద్దం శేఖర్ రెడ్డి, శెట్టి నరేష్ యాదవ్, నరెందర్ నాయక్, నాయకులు జక్కి నగేష్, దొంతిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, కొంతం భాస్కర్ గౌడ్, మునుకుంట్ల సత్యనారాయణ గౌడ్, పచ్చిమట్ల వంశీగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యేగా గెలిపించండి కొండపైకి ఆటోలు నడిచే విధంగా కృషి చేస్తా

- ఆటో కార్మికులంతా కాంగ్రెస్ వైపే
- టిపిసిసి ప్రధాన కార్యదర్శి బీర్ల ఐలయ్య





**యాదగిరిగుట్ట, అక్టోబర్ 19 (మనం న్యూస్ )** గత 20 సంవత్సరాలుగా యాదగిరిగుట్ట కొండపైకి ఆటోలను నడుపుకుంటూ జీవనం సాగిస్తున్న 300 కుటుంబాలను యాదాద్రి పునర్నిర్మానం తర్వాత కొండపైకి అనుమతించకపోవడంతో 300 కుటుంబాలు రోడ్డున పడ్డాయని కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే కొండపైకి ఆటోలను అనుమతించేలా చేస్తానని టీపీసీసీ ప్రధాన కార్యదర్శి ఆలేరు నియోజకవర్గ ఇన్చార్జి ఆలేరు నియోజకవర్గ అభ్యర్థి బీర్ల ఐలయ్య అన్నారు. యాదగిరిగుట్టలో గురువారం బీర్ల ఐలయ్య నిలయంలో 300 మంది ఆటో కార్మికులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారికి పార్టీ కండువా కప్పిన అనంతరం ఆయన మాట్లాడుతూ యాదగిరిగుట్ట కొండ కింద కమాన్ బద్ద ఫ్లైఓవర్ నిర్మించడంతో 200 మంది వ్యాపారస్తులు నష్టపోయారని కొండపైకి ఆటోలను అనుమతించకపోవడంతో 300 కుటుంబాలు వీదినపడ్డాయని అయిలయ్య అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ఫ్లైఓవర్ను తొలగిస్తామని ఆటో కార్మికులు ఆటోలను కొండపైకి పంపించేలా చర్యలు తీసుకుంటామని అన్నారు. కాంగ్రెస్ పార్టీలో చేరిన ఆటో కార్మికులు ముఖ్య నాయకులు బాకీ మొగులయ్య ,టిఆర్ఎస్ కేవీ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు గడ్డమీది దేవేందర్ గౌడ్, మన్సూర్ పాషా తో పాటు డ్రైవర్ కాంగ్రెస్ పార్టీలో జాయినింగ్ అయ్యారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల పార్టీ అధ్యక్షుడు కానుగు బాలరాజు పట్టణ అధ్యక్షుడు బండారపు బిక్షపతి గౌడ్ ఎనిమిదో వార్డు కౌన్సిలర్ ముకర్ల మల్లేష్ యాదవ్ ,గుల్లపల్లి భరత్ గౌడ్, గుండు నరసింహ గౌడ్, గుడ్ల నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## వేముల వీరేశం సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో భారీ చేరికలు



**చిట్యాల, అక్టోబర్ 19(మనం న్యూస్ ):** నార్కెట్పల్లి మండలం నెమ్మాని గ్రామంలో ప్రతిష్టాపన చేసిన దుర్గామాత విగ్రహం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించి, అనంతరం గ్రామ కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో పాల్గొన్ని గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఉపసర్పంచ్ బుర్రి యాదగిరి, సహకార సంఘం డైరెక్టర్ బండ లింగారెడ్డి, రైతు సమన్వయ సమితి అధ్యక్షులు అలుగుబెల్లి వెంకటరెడ్డి, వార్డు సభ్యులు దేవరపల్లి శ్రీధర్ రెడ్డి, బండ పద్మ, గోలి రజిత, రూపాని లింగస్వామి, మాజీ వార్డు మెంబర్ ఎల్ల శ్రీనివాస్ రెడ్డి, నాయకులు పంగ రాజు, సర్వయ్య బుర్రి మధుసూదన్ , పెసరు వెంకట్ రెడ్డి, బండ వెంకట్ రెడ్డి, ఈదునూరి వంశీధర్ రెడ్డి, పెసరు కృష్ణరెడ్డి, చిట్టిపోలు ఉపేందర్, నకిరేకల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మాజీ ఎమ్మెల్యే వేముల వీరేశం సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వేముల వీరేశం మాట్లాడుతూ నేను కాంగ్రెస్ పార్టీలో చేరిన తర్వాత నాకు ఎమ్మెల్యే టికెట్ ఇచ్చిన త్వరత మెదటి రోజు ప్రచారంలో భాగంగా నెమ్మాని గ్రామా నికి రావడం చాల సంతోషకరంగా ఉంది అని అన్నా రు. ఈ గ్రామ యువకులు ఎంతో చైతన్యవంతులు. గత ఎన్నికల్లో ఎలాగ్కెతే మైజారిటీ ఇచ్చారో, ఈ ఎన్నికల్లో కూడ అంతకుమించి మైజారిటీ ఇవ్వాలి. ఈ నెలరోజుల ఎవరికి భయపడాల్సిన అవసరం లేదు. మెదటి నుంచి కష్టపడి కాంగ్రెస్ పార్టీలో ఉన్న ప్రతి ఒక్కరిని కాపాడుకుంట. బ్రహ్మణవెల్లంల ప్రాజెక్టు 62 వేలు సాగు నీళ్లను నేను ఎమ్మెల్యేగా గెలిచిన తర్వాత అసెంబ్లీ లో మాట్లాడి 99% పనులు నా హయాంలో పూర్తిఅయింది. ఈ 5 సంవత్సరంలో కనీసం ల్యాండ్ ఆక్యుపేషన్ కూడా చేయలేదు, చుక్క నీరు కూడా ఇవ్వలేదు. రానున్న కాంగ్రెస్ ప్రభుత్వంలో మనం అందరం కలిసి బ్రాహ్మణవెల్లంల ఓపెన్ చేద్దాం. కాంగ్రెస్ పార్టీ మెనిఫెస్టోలో ప్రవేశపెట్టిన 06 గ్యారంటీ స్కీమ్ లను గ్రామంలో విస్తృతంగా ప్రచారం చేయాలి అని అన్నారు. మన లక్ష్యం కెసిఆర్ నీ గద్దె దించడమే. మీ గ్రామాని100% అభివృద్ధి చేసే భాద్యత నాది అని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## రాంరెడ్డి అంత్యక్రియల్లో పాల్గొన్న ఎమ్మెల్యే పైళ్ల, గూడూరు నారాయణరెడ్డి



**బీబీనగర్: అక్టోబర్19, (మనం న్యూస్):** మండలంలోని భట్టుగూడెం గ్రామ సర్పంచ్ గెగ్గలపల్లి మాధవిపురుషోత్తంరెడ్డి మామయ్య రాంరెడ్డి బుధవారం రాత్రి అనారోగ్యంతో మృతి చెందాడు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు గూడూరునారాయణరెడ్డి, ఎంపీపీ యర్కల సుధాకర్ గౌడ్, రైతు బంధు సమితి మండల కోఆర్డినేటర్ బొక్క జైపాల్ రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ మెట్టు శ్రీనివాస్‌రెడ్డి, బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు రాచమల్ల శ్రీనివాసులు, బీజేపీ మండల అధ్యక్షుడు సురకంటి జంగారెడ్డి, ఆయా గ్రామాల సర్పంచులు గురువారం నిర్వహించిన అంత్య క్రియల్లో పాల్గొని మృతదేహానికి నివాళులు అర్పించారు.

## బిర్లా ఐలయ్య సతీమణి అనిత ఎన్నికల ప్రచారం





**యాదగిరిగుట్ట, అక్టోబర్ 19 (మనం న్యూస్)** కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి బీర్ల ఐలయ్య ఆలేరు నియోజకవర్గంలో బీర్ల ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఎన్నో స్వచ్ఛంద కార్యక్రమాలను నిర్వహించారని ,కరోనా సమయంలో కరోనాకు భయపడకుండా కరోనా వచ్చిన ప్రజలకు అండగా ఉన్నారని వారి ఇబ్బందులను గమనించి సహాయం చేశారని ,పేద ప్రజల కుటుంబాలను ఆదుకుంటున్నారని ఆలేరు నియోజకవర్గంలోని ప్రతి ఒక్కరిని పలకరిస్తూ ఆప్యాయంగా మాట్లాడుతూ ప్రజల కష్టసుఖాలలో పాలుపంచుకుంటున్న కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి బీర్ల ఐలయ్యను కాంగ్రెస్ పార్టీ చేతి గుర్తుపై ఓటు వేసి గెలిపించుకోవాలని ఆయన సతీమణి బీర్ల అనిత ఎన్నికల ప్రచారంలో నిర్వహించారు. యాదగిరిగుట్ట పరిది లోని మున్సిపల్ 11వ వార్డులో కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటిల పథకాల గురించి గడపగడప తిరుగుతూ ప్రచారం చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ 5వ వార్డ్ కౌన్సిలర్ గుండ్లపల్లి వాణి భరత్ గౌడ్, యాదగిరిగుట్ట పట్టణ మైనార్టీ అధ్యక్షులు మహమ్మద్ సలాం ,గుడ్ల నరేష్ కుమార్ ,మిట్ట చందర్, సయ్యద్, మహమ్మద్ హుస్సేన్, మంజుల తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీలో భారీ చేరికలు



**నిడమనూరు (మనంన్యూస్):** మండలంలోని వల్లభాపురంలో గ్రామం నుండి బిఆర్ఎస్ కు చెందిన మాజీ ఎంపిటిసి ఉప సర్పంచ్ 50 మంది కార్యకర్తలతో పాటు గురువారం కాంగ్రెస్ పార్టీలో మాజీ సీఎల్పీ నేత జానారెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా మాజీ సిఎల్పి నేత కుందూరు జానారెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వాలు ఏర్పాటు చేస్తుందని

**గుండాల, అక్టోబర్ 19, మనం న్యూస్** గుండాల, మండలంలోని వస్తా కొండూర్ రామవరం అంబాల సీతారాంపురం గంగాపురం గుండాల పార్టీల గ్రామాలకు చెందిన బి ఆర్ ఎస్ పార్టీ శ్రేణులు పార్టీకి రాజీనామా చేసి గురువారం రోజున యాదాద్రి భువనగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సంజీవరెడ్డి టీపీసీసీ ప్రధాన కార్యదర్శి ఆలేరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి బీర్ల ఐలయ్య సమక్షంలో సుమారు 800 మంది కాంగ్రెస్ పార్టీలో చేరినారు ఈ సందర్భంగా వారికి పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు

# యాదాద్రి థర్మల్ పవర్ ప్లాంట్ నిర్మాణంతో మహర్దశ

- **మిర్యాలగూడ బి.ఆర్.ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి నల్లమోతు భాస్కర్ రావు**



**దామరచర్ల సెప్టెంబర్ 19(మనం న్యూస్):** దేశంలోనే అత్యంత ప్రతిష్ఠాత్మకంగా 4000 వేల మెగా వాట్లతో యాదాద్రి థర్మల్ పవర్ ప్లాంట్ నిర్మాణం వీర్లపాలెం రెవెన్యూ శివారులో జరగడం వలన ఈ ప్రాంతానికి మహర్ధశ వచ్చిందని మిర్యాల గూడ బి.ఆర్.ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి శ్రీ నల్లమోతు భాస్కర్ రావు అన్నారు. ఎన్నికల ప్రచారం లో భాగంగా ప్రగతి యాత్రను దామరచర్ల మండలం లోని వీర్లపాలెం గ్రామంలోని ప్రధాన కూడల్లో ప్రచారం చేశారు. గ్రామంలో అపూర్వ స్వాగతం లభించింది. పలువురు మహిళలు నృత్య ప్రదర్శన లు చేశారు. యువతి యువకులు కేరింతలు కొడుతూ నినాధాలు చేశారు. గ్రామం లోని పలువురు నాయకులు ఎమ్మెల్యే అభ్యర్థి శ్రీ నల్లమోతు భాస్కర్ రావును శాలువలతో సత్కరించి అభినందించారు. ఈ సంధర్భంగా మిర్యాలగూడ బి.ఆర్.ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి శ్రీ నల్లమోతు భాస్కర్ రావు మాట్లాడతూ తుంగపహాడ్ వాగు పై వీర్లపాలెం లిఫ్ట్ ఇరిగేషన్ పథకం ద్వారా రైతాంగానికి తోడ్పాటు అంధించాం అన్నారు. గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాటశాల, మండల పరిషత్ ప్రాథమిక పాటశాలల పునరుద్ధరణ కోసం కృషి చేశానన్నారు. పవర్ ప్లాంట్ కింద భూ నిర్వాశితులకు నష్టపరిహారం చెల్లించడం తో పాటు హక్కు పత్రాలు అంధచేయడం జరిగిందన్నారు. థర్మల్ పవర్ ప్లాంట్లో ఈ ప్రాంత యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించడం జరుతుందన్నారు. గ్రామంలో వివిధ అభివృద్ధి పనులు చేపట్టడం ద్వారా మొత్తం 83 కోట్ల 56 లక్షల 78 వేల రూపాయలు ఖర్చు చేశామన్నారు. వివిధ అభివృద్ధి పనుల కోసం 54 కోట్ల 47 లక్షల 12 వేల రూపాయలు, అదే విధంగా సంక్షేమ పథకాలను లబ్ధిదారులకు 29 కోట్ల 9 లక్షల 66 వేల రూపాయలు అందించామని వివరించారు. త్వరలో జరగనున్న సాధారణ ఎన్నికలలో కారు గుర్తుకు ఓటు వేసి తనకు హ్యాట్రిక్ విజయాన్ని అందించాలని ప్రజలను కోరారు.కార్యక్రమంలో డీ.సీ.ఎం.ఎస్ వైస్ చైర్మన్ దుర్గంపూడి నారాయ ణరెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ బైరం బుచ్చయ్య, ఎం.పి.పి నందిని రవితేజ, జెడ్పీటీసీ ఆంగోతు లలిత హాతీరాం, వ్యవసాయ మార్కెట్ కమిటి వైస్ చైర్మన్ కుందూరు వీరకోటి రెడ్డి, వైస్ ఎం.పి.పి కటికం సైదులు రెడ్డి, బి.ఆర్.ఎస్ మండల ప్రధాన కార్యదర్శి దారగాని వెంకటేశ్వర్లు, బాల సత్యనారాయణ మాజీ సర్పంచ్ కోట్యానాయక్, మండల యువజన నాయకులు వినోద్ నాయక్, దత్తు నాయక్, లక్ష్మన్, రూపావాత్ సోమ్లానాయక్, బి.ఆర్.ఎస్ నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

# అన్ని దానాల్లోకెల్లా అన్నదానం గొప్పది

- **బిజిఆర్ ఫౌండేషన్ చైర్మన్ బచ్చుపల్లి గంగాధర్**



**నకిరేకల్, అక్టోబర్ 19,(మనం న్యూస్):**అన్ని దానాల్లో కెల్లా అన్నదానం మహా గొప్పదని బీజీఆర్ ఫౌండేషన్ చైర్మన్ బచ్చుపల్లి గంగాధర్ అన్నారు. చందుపట్ల గ్రామంలోని భగత్‌సింగ్ యువజన మండలి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన దుర్గాదేవి దగ్గర ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ఆయన ప్రారంభిం చారు. ఈ సందర్భంగా దుర్గామాత దగ్గర ప్రత్యేక పూజలు చేశారు.అనంతరం యువజన మండలి సభ్యులు ఆయనను శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... యువత ఆధ్యాత్మిక కార్యక్రమంలో పాలుపంచుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఆధ్యాత్మిక భావంతో, మానసిక శక్తి సిద్ధించడంతో పాటు,సేవా దృక్పథం అలవడుతుందని, గ్రామాలలో స్నేహపూర్వక వాతావరణం నెలకొంటుందన్నారు. దేవీ నవరాత్రులను భక్తి శ్రద్ధలతో జరుపుకుంటూ లోక క్షేమం కోసం పూజలు, అన్నదానాలు నిర్వహించడం ఆనందంగా ఉందన్నారు.దేవీ ఆశీస్సులతో గ్రామ ప్రజలందరూ సుఖసం తోషాలు, ఆయురారోగ్యాలతో కలకాలం వర్ధిల్లాలని ఆకాంక్షిం చారు. యువత సామాజిక అవగాహన కలిగి ఉండాలని, యువత తలుచుకుంటే సాధించలేనిది ఏదీ లేదన్నారు. త్వరలో జరగనున్న అసెంబ్లీ ఎన్నికల్లో యువత సరైన నాయకుడికి మద్దతు తెలిపి గెలిపించాలన్నారు.యువత ముందడుగు వేస్తే విజయమే తప్ప అపజయము అనే మాట ఉండబోదన్నారు.యువతకు తనవంతు సంపూర్ణ సహాయ సహకారాలు ఎల్లవేళలా అందిస్తానని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో భగత్ సింగ్ యువజన మండలి సభ్యులు,వివేకానంద యువజన మండలి సభ్యులు,గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## ఆర్థిక సహాయం అందజేత



**ఆత్మకూర్(ఎం),అక్టోబర్ 19 (మనం న్యూస్):** ఆత్మకూరు(ఎం) మండలంలోని పల్లెపహాడ్ గ్రామంలో మామిడి ముత్తయ్య అనారోగ్య కారణంగా మృతి చెందిటం జరిగింది. ఈ సందర్భంగా వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ గొంగిడి ఫౌండేషన్ చైర్మన్ మరియు డిసిసిబి చైర్మన్ మరియు టేస్కాబ్ వైస్ చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి సహకారంతో 5000 వేల రూపాయల నగదును గ్రామ గ్రామశాఖ మాజీ వైస్ ఎంపీపీ కాలే మల్లేష్ ఆధ్వర్యంలో గురువారం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి గజ్జెల్లి శంకరయ్య, మాజీ ఎంపీటీసీ సుంకరి పరుశరాములు, గ్రామ సెక్రెటరీ జనరల్ కొత్తపెల్లి పెంటయ్య, రైతు కోఆర్డినేటర్ పోకల రామచంద్రు, వార్డ్ మెంబర్ గజ్జెల్లి పరశురాములు, మండల నాయకులు కుసుమణి సత్యనారాయణ, ఏనుగు వెంకట్ రెడ్డి, కాలే మల్లేష్, ఉప సర్పంచ్ సుబ్బూరి వెంకటేష్, బిఆర్‌ఎస్వి మండల సెక్రెటరీ జనరల్ గజ్జెల్లి మహేష్, గజ్జెలి యాదగిరి, గజ్జెలి జానీ, గజ్జెల్లి కుమార్, గజ్జలి గణేష్, గజ్జెల్లి స్వామి, గజ్జెల్లి పరశురాములు, గజ్జెల్లి నాగేష్, మాల స్వామి, పందుల రవి, పందుల నరసింహా, పందుల జహంగీర్, తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు ప్రారంభించాలి: వేముల బిక్షం



**ఆత్మకూర్(ఎం), అక్టోబర్ 19 (మనం న్యూస్) :** ధాన్యం కొనుగోలును వెంటనే ప్రారంభించాలని సిపిఎం మండల కార్యదర్శి వేములబిక్షం డిమాండ్ చేశారు. గురువారం రోజున ఆత్మకూరు మండలం తుక్కాపురం గ్రామం మార్కెట్లో మాట్లాడుతూ గత 15 రోజులుగా రైతులు మార్కెట్లో ధాన్యం తెచ్చి పోస్తున్న ప్రభుత్వం కొనుగోలును ప్రారంభించకపోవడంతో రైతులు బయట ప్రైవేటు వ్యక్తులకు విక్రయించుకుంటున్నారని అన్నారు. ప్రభుత్వం వెంటనే ధాన్యం కొనుగోలు ప్రారంభించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం ధాన్యం కొనుగోలు ప్రారంభించక పోవడంతో రైతులు పంట సాగు చేసిన సమయంలో చేసిన అప్పులన్నీ తీర్చలేక ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఎప్పుడు ప్రారంభమవుతాయో అర్థం కాక బయట ప్రైవేటు విక్రయిదారుల వద్ద తక్కువ ధరకు అమ్ముకొని మోసపోవాల్సి వస్తుందని అన్నారు. మరొకవైపు లక్ష రూపాయల లోపు పంట రుణాలు మాఫీ కాకపోవడంతో రైతులు తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. ప్రభుత్వం వెంటనే కొనుగోలును ప్రారంభించి రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏం శ్రీశైలం, ఎం నరసింహా, తిరుమలేష్, లింగస్వామి, నరసింహా, సామెల, ధనమ్మ , కవిత తదితరులు పాల్గొన్నారు.

## మోహన్ సేవలు చిరస్మరణీయం:కొండూరి పవన్ కుమార్



**చింతపల్లి అక్టోబర్ 19 (మనం న్యూస్):** చింతపల్లి మండలం గోడకొండ్ల గ్రామానికి చెందిన మాజీ ఉపసర్పంచ్ దివంగత నాయకులు అంకం మోహన్ ప్రజలకు చేసిన సేవలు చిరస్మరణీయమని కాంగ్రెస్ పార్టీ జిల్లా యువజన నాయకులు కొండూరి పవన్ కుమార్ తెలిపారు. చింతపల్లి మండలం వెంకటేశ్వర నగర్ (మాల్) లోని వారి స్వగృహంలో దశదినకర్మకు పాల్గొని గురువారం ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. వారి కుటుంబ సభ్యులు అంకం సుమతి కుమారులు శ్రీనివాస్, సతీమణి సరస్వతి, ప్రవీణ్ సతీమని సౌజన్య ఆయన వెంట గోడకొండ్ల గ్రామ శాఖ అధ్యక్షుడు ఎండి. ఖలీల్ , ఇమ్రాన్, పాలకుర్ల రాజు, మోగుతల మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ పార్టీలో చేరికలు



**వలిగొండ, అక్టోబర్ 19 (మనం న్యూస్) :** సీఎం కేసీఆర్ పథకాలకు మరియు భువనగిరి ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి అభివృద్ధి కార్యక్రమాలకు ఆకర్షితులై పైళ్ల శేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో వలిగొండ మల్లేపల్లి కి చెందిన సుమారుగా 30 మంది గురువారం బిఆర్ఎస్ పార్టీలో చేరడం జరిగింది. బిఆర్ఎస్ పార్టీలో చేరినవారిలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ ఉపాధ్యక్షులు పల్లెర్ల సహదేవ్, కాంగ్రెస్ పార్టీ యూత్ ప్రధాన కార్యదర్శి పడమటి కిషన్, పల్లెర్ల నవీన్, గట్టు శివ, గొల్ల రిషి, పల్లెర్ల మనోజ్, రాకేష్ ఉన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు ఎమ్మె లింగస్వామి, ప్రధాన కార్యదర్శి దొంతరబోయిన నరేష్, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు ఎడవెల్లి శాంతికుమార్, పల్లెర్ల రామచంద్రు, బుంగమట్ల సుధాకర్, బల్గురు నరేష్ రెడ్డి, మన్నెం ప్రకాశ్ రెడ్డి, సుధాకర్, ఈతాప నరసింహ, యార శ్రీశైలం, మహమ్మద్ అఫ్రోజ్, పోలేపాక బిక్షపతి, పోలేపాక సత్యనారాయణ, భరణి, నరసింహ, పల్లెర్ల బిక్షపతి, రమేష్, రణదేవ్, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

## ఫర్టిలైజర్ షాపులను ఆకస్మికంగా తనిఖీ చేసిన వెంకటేశ్వరరావు



**మనం మోత్కూర్** వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో గురువారం వ్యవసాయ సహాయ సంచాలకులు, ఆలేరు వెంకటేశ్వర రావు మోత్కూర్ మున్సిపల్ కేంద్రంలోని శ్రీ లక్ష్మీనరసింహస్వామి, శ్రీ బాలాజీ శ్రీరామ ఎరువులు ,విత్తన పురుగుమందుల దుకాణాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ తనిఖీలో భాగంగా ఎరువులు పురుగు మందులు స్టాక్ రిజిస్టర్లు, ఇన్ వాయిస్ లు, స్టాక్ బుక్కులు క్షుణ్ణంగా పరిశీలించారు. స్టాక్ బుక్కుల్లో స్టాక్ ఎంట్రీ ఈపాస్ లో స్టాక్ ఎంట్రీ పరిశీలించారు అనంతరం సదరు దుకాణాల లైసెన్స్ గడువు తేదీలు డీలర్లను ఈపాస్ ద్వారా మాత్రమే ఎరువులను విక్రయించాల్సిందిగా ఆదేశించారు. ఈ తనిఖీ లో స్థానిక మండల వ్యవసాయ అధికారికే స్వప్న దుకాణ యాజమానులు సత్యనారాయణ వెంకటేశ్వరుల్లు రైతులు పాల్గొన్నారు.

# గాదరి కిషోర్‌కుమార్ గెలుపు తథ్యం

- గెలుపును అడ్డుకునే శక్తి కాంగ్రెస్ బిజెపికి లేదు
- బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు కంచర్ల రామకృష్ణారెడ్డి



**మనం మోత్కూర్ :** తుంగతుర్తి అభివృద్ధి ప్రదాత డాక్టర్ గాదరి కిషోర్ కుమార్, గెలుపు తథ్యమని వారిని అడ్డుకునే శక్తి కాంగ్రెస్, బిజెపికి లేదని యాదాద్రి భువనగిరి జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కంచర్ల రామకృష్ణారెడ్డి అన్నారు, మోత్కూరు మండలం దత్తప్పగూడెం గ్రామంలో గురువారం గ్రామ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ఎన్నికల సన్నాహక కార్యక్రమ ంలో పాల్గొని మాట్లాడుతూ, 75 సంవత్సరాల స్వతంత్ర భారతంలో 65 సంవత్సరాలు కాంగ్రెస్ పరిపాలించిందని మరి ఎందుకు అభివృద్ధి చేయలేదు అని విమర్శించారు, దత్తప్పగూడెం గ్రామం 10 సంవత్సరాల ముందు ఎలా ఉంది ఇప్పుడు ఎలా ఉందో గ్రామ ప్రజలు ఆలోచించాలని విజ్ఞప్తి చేశారు, కాంగ్రెస్ ప్రభుత్వం గ్రామాలను విస్మరిస్తే బీఆర్ఎస్ వచ్చాక కేసీఆర్ నాయకత్వంలో ప్రతి గ్రామాలు అభివృద్ధిలో దూసుకుపోతున్నాయని అన్నారు, గత ఎన్నికల్లో గాదరి కిషోర్ కుమార్ గారికి 368 ఓట్లకు పైగా మెజారిటీ సాధించినం దుకే గ్రామంలో 6 కోట్ల రూపాయలతో సీసీ రోడ్లు, ప్రభుత్వ ఆసుపత్రి , పశువుల ఆసుపత్రి , కమ్యూనిటీ హాల్స్ రైతు వేదిక, పాఠశాల భవనం, మోరీలు లాంటి అభివృద్ధి కార్యక్రమాలు మన గ్రామంలో జరిగాయని, ఇవన్నీ గాదరి కిషోర్ కుమార్, ఎన్నిక తర్వాతనే వచ్చాయి అన్నది వాస్తవం అయితే నవంబర్ 30న జరిగే శాసనసభ ఎన్నికల్లో గాదరి కిషోర్ కుమార్‌ని మూడవసారి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు, గ్రామ శాఖ అధ్యక్షుడు బండి వెంకటేష్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు పోన్నబోయిన రమేష్, సింగిల్ విండో చైర్మన్, కంచర్ల అశోక్ రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కొనతం యాకూబ్ రెడ్డి, రైతుబంధు మండల అధ్యక్షులు కొండ సోమల్లు, ఎస్సీ ఎస్టీ మానిటరింగ్ కమిటీ మెంబర్ దాసరి తిరుమలేష్, సర్పంచ్ ఎలుగు శోభ సోమయ్య, ఎంపీటీసీలు ఆకవరం లక్ష్మణా చారి, సాజిద్ మాజీ ఎంపీటీసీ పానుగుల విష్ణు, ఉప సర్పంచ్ జోజప్ప, పార్టీ సీనియర్ నాయకులు దేవసరి రాములు, గుండు యాదయ్య, ఎలుగు యాదయ్య, పనస రాములు, వార్డు మెంబర్లు గణగాని యాదగిరి, ఎలుగు గంగమల్లు, ఎలుగు మచ్చ గిరి, కుక్కల ఆంజనేయులు, ముక్కెర్ల సోమయ్య, కొంపెల్లి రవి, ముక్కెర్ల నరసింహ, అష్రఫ్ జానీ, పట్టేడి స్వామి, రహీం భాష, ముక్కెర్ల ప్రవీణ్, స్వామి, రమేష్, మాదాను పవన్, యువజన నాయకులు, మహిళా నాయకురాల్లు, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# కేసీఆర్ చేతుల మీదుగా బీఫామ్ అందుకున్న నల్లమోతు భాస్కర్‌రావు

- మూడవ సారి కూడా ముఖ్యమంత్రి కేసీఆరే..!
- బిఆర్ఎస్ విజయం కోసం అహర్నిశలు కృషి చేయాలి..!
- అభివృద్ధి, ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పాలన చేశాను..!
- నల్లమోతు భాస్కరరావు





**మిర్యాలగూడ అక్టోబర్ 19 (మనం న్యూస్) :** రానున్న సాధారణ ఎన్నికల్లో విజయమే లక్ష్యంగా క్షేత్ర స్థాయిలో బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు మూడవసారి ముఖ్యమంత్రిగా కెసిఆర్ గెలుపు కోసం అహర్నిశలు కృషి చేయాలనీ మిర్యాలగూడ బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి నల్లమోతు భాస్కర్ రావు కోరారు. గురువారం పట్టణంలోని వాసవి భవన్ లో మున్సిపల్ చైర్మన్ తిరునగరు భార్గవ్, వైస్ ఛైర్మెన్ కుర్ర విష్ణు ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రత్యేక సమావేశంలో పాల్గొని మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రం సిద్దించిన తర్వాత, గత పదేళ్ళలో అభివృద్ధి, ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పాలన చేశానన్నారు. అందుకు నిదర్శనమే మిర్యాలగూడ మున్సిపాలిటీ ప్రాంతాలు ఎంతో సుందరీకరంగా అభివృద్ధి చెందినదన్నారు, మున్సిపాలిటీ పరిధిలోని 48 వార్డుల్లో సి.సి రోడ్లు సౌకర్యవంతంగా ఉన్నాయన్నారు, ప్రతి ఇంటికి మిషన్ భగీరథ మంచినీటి నల్లాలు ఏర్పాటు చేయడంతో మహిళలు చాలా సంతోషంగా వ్యక్తం చేస్తున్నారని, పట్టణంలోని ప్రధాన కూడలల్లో రోడ్లు వెడల్పు చేసి సుందరంగా తీర్చిదిద్దడం జరిగిందన్నారు. తెలంగాణ వచ్చిన తర్వాత పట్టణంలో అన్ని రంగాల్లో అభివృద్ధి పనులు శరవేగంగా జరిగాయని తెలిపారు, గత 10 ఏండ్లలో జరిగిన అభివృద్ధి, ప్రజా సంక్షేమం పై క్షేత్ర స్థాయిలో ప్రతి ఇంటికి వెళ్లి ఓటర్లను కలుసుకొని వివరించి కెసిఆర్‌ను ముచ్చటగా మూడోసారి బిఆర్ఎస్ పార్టీకి, కారు గుర్తుపై ఓటు వేయించే విధంగా అంకితభావంతో పని చేయాలనీ పార్టీ శ్రేణులకు హితబోధ చేసారు. ఈ సమవేశంలో బిఆర్ఎస్ నాయకులు నల్లమోతు సిద్దార్థ, పట్టణ కౌన్సిలర్లు, వార్డ్ ఇంచార్జి లు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ గెలుపు కోసం యువకులను చైతన్య పరుస్తాం

- త్వరలో యువ గర్జన నిర్వహిస్తాం
- బీఆర్ఎస్ యువజన నేత చామల ఉదయ్ చందర్ రెడ్డి




**యాదగిరిగుట్ట, అక్టోబర్ 19 (మనం న్యూస్)** ఆలేరు నియోజకవర్గంలో యువతను చైతన్యపరిచి బీఆర్ఎస్ ఎమ్మెల్యే గొంగిడి సునీతను గెలిపించేందుకు కృషి చేస్తామని యాదగిరిగుట్టలో పెద్ద ఎత్తున యువ గర్జనను ఏర్పాటు చేస్తామని బీఆర్ఎస్ యువజన నాయకుడు చామల ఉదయ్ చందర్ రెడ్డి అన్నారు. యాదగిరిగుట్టలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ ఆవిర్భావం తర్వాత ముఖ్యమంత్రి కేసీఆర్ దూర దృష్టితో ఎన్నికల్లో ఇచ్చిన హామీలకునే కాకుండా ప్రజల అవసరాలకు అనుగుణంగా హామీలను ఇచ్చి అమలు చేస్తు ప్రజా రంజకమైన పాలను అందిస్తున్నారని దేశంలోనే ఏ రాష్ట్రంలో అమలు కానటువంటి అభివృద్ధి సంక్షేమ పథకాలు తెలంగాణలోనే అమలవుతున్నాయని అన్నారు. టిఆర్ఎస్ పార్టీలో చేరేందుకు పార్టీలో పని చేసేందుకు యువత ఆసక్తి చూపుతున్నారని యువతను ఒక్క త్రాటిపైకి తీసుకువచ్చి యాదగిరిగుట్టలో యువగర్జనను రెండు వేల బైకులతో ర్యాలీ నిర్వహిస్తామని అన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ఉన్నప్పుడు తెలంగాణ సగభాగం ఎడారిలా మారిందని తెలంగాణ ఏర్పడిన తర్వాత ముఖ్యమంత్రిగా కేసీఆర్ మిషన్ భగీరథ, మిషన్ కాకతీయాలతో పాటు ఎన్నో ప్రాజెక్టులు కాలేశ్వరం బస్వాపూర్ , మల్లన్న సాగర్ రిజర్వాయర్లను పూర్తిచేసి తెలంగాణ కోటి ఎకరాల మాగానిగా తీర్చిదిద్దాలని రైతులు ఆనందంగా ఉన్నారని అన్నారు. రైతులకు 24 గంటల ఉచిత విద్యుత్ తో పాటు రైతుబంధు రైతుభీమా ఇస్తున్నారని అన్నారు. ముఖ్యమంత్రి కెసిఆర్ వందల కోట్లతో యాదాద్రి పునర్నిర్మాణం చేశారని దీనితో యాదగిరిగుట్టతో పాటు చుట్టూ 50 కిలోమీటర్ల మేర రియల్ ఎస్టేట్ భూముల రేట్లు పెరిగాయని రియల్ ఎస్టేట్ రంగంలోకి యువత వచ్చి తమ ప్రావీణ్యం చూపిస్తున్నారని ప్రతి ఒక్కరిని ఒక స్థాయికి తీసుకువచ్చిన నేత ముఖ్యమంత్రి కేసీఆర్ అని అన్నారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ యువ నేతలు టిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# మండల సర్వసభ్య సమావేశంలో ఎంపీడీవో తీరుపై నిరసన



**మునుగోడు అక్టోబర్ 19(మనం న్యూస్)** మునుగోడు మండల పరిషత్ కార్యాలయంలో గురువారం రోజున జరిగిన మండల సర్వసభ్య సమావేశం లో ఎంపిడివో భాస్కర్ మీరు ప్రోటోకాల్ పాటించడం లేదు అని పలువురు ప్రజా ప్రతినిదులు ప్రశ్నించగా మీరు గెట్ ఔట్ అంటూ ప్రజా ప్రతినిదుల మీద దురుసుగా ప్రవర్తించిన ఎంపీడీవో వెంటనే ప్రజాప్రతినిధులు ఎంపీడీవో వ్యవహార శైలిని నిరసిస్తూ ఎంపిడిఓ కార్యాలయం ముందు నిరసన తెలియజేసి వాకౌట్ చేసి నిరసన తెలియజేశారు. ఒక ప్రభుత్వ అధికారి అయ్యుండి ప్రోటోకాల్ పాటించకుండా ఏకపక్షంగా వ్యవహరిస్తున్న ఎంపీడీవో మీద చర్యలు తీసుకోవాలని కలెక్టర్ కు తెలియచేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి నారబోయిన స్వరూప రాణి, ఎంపీపీ కర్నాటి స్వామి యాదవ్, సర్పంచ్ మిర్యాల వెంకటేశ్వర్లు, జాల వెంకటేశ్వర్లు, జక్కల శ్రీను, ఎంపీటీసీ బొడ్డు శ్రావణి, ఎండి రఫీక్, హాయిగా ఆయా గ్రామల సర్పంచులు తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోళ్లకు ఇబ్బందులు లేకుండా లారీ ట్రాన్స్పోర్ట్ కాంట్రాక్టర్లు పనిచేయాలి



- జిల్లా అదనపు కలెక్టర్ భాస్కరరావు

**భువనగిరి, అక్టోబర్ 19 (మనం న్యూస్):** నేటి నుండి ప్రారంభమయ్యే ధాన్యం కొనుగోళ్లకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా లారీ ట్రాన్స్ పోర్ట్ కాంట్రాక్టర్లు పని చేయాలని జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టరు ఏ.భాస్కరరావు తెలిపారు. గురువారం నాడు ఆయన తన ఛాంబర్లో లారీ ట్రాన్స్పోర్టు కాంట్రాక్టర్లతో సమావేశమై శుక్రవారం నుండి ప్రారంభించే ధాన్యం కొనుగోళ్లకు సంబంధించి రవాణా పరిస్థితులను సమీక్షించారు. జిల్లాలో 6 బ్లాకులుగా ఏర్పరచి ధాన్యం రవాణా చేయడం జరుగుతుందని, లారీలను సిద్ధంగా ఉంచాలని, కేంద్రాలకు వచ్చే ధాన్యం దృష్టిలో వుంచుకొని ఎప్పటికప్పుడు ధాన్యాన్ని లారీలకు ఎత్తి మిల్లులకు చేరవేసేలా కార్యాచరణ ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సివిల్ సప్లయ్ జిల్లా మేనేజరు గోపికృష్ణ, జిల్లా పౌర సరఫరాల అధికారి శ్రీనివాసరెడ్డి, అధికారులు ఉన్నారు.

## శ్రీదేవి శరన్నవరాత్రుల ఉత్సవాల్లో భాగంగా అన్నదానం



**మనం మోత్కూర్:** శ్రీదేవి శరన్నవరాత్రుల ఉత్సవాల్లో భాగంగా ఐదవరోజు లలిత త్రిపుర సుందరి అవతారంలో దర్శనమిచ్చారు ఈ సందర్భంగా మోత్కూరు మున్సిపల్ కేంద్రంలోని ఆర్యవైశ్య భవనంలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం పట్టణ అధ్యక్షులు మొగుళ్ళపల్లి సోమయ్య, మండల అధ్యక్షులు ఇరుకుల్ల వెంకన్న, పట్టణ గౌరవ అధ్యక్షులు సోమ వెంకటేశ్వర్లు, కోశాధికారి బుక్క విశ్వనాథం, సంఘ ప్రతినిధులు బుక్క శ్రీనివాస్, సోమలింగయ్య బండారు రాజేంద్ర,ప్రసాద్, సోమ హరికృష్ణ, సోమ మనిదీప్, మురారిశెట్టి అనిల్, గుజ్జ సతీష్,బుక్క రమేష్, అనంతుల అశోక్, అనంతుల వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

# పట్టణంలోని పలు వార్డులలో పర్యటించిన గూడూరు

**భువనగిరి, అక్టోబర్ 19 (మనం న్యూస్):** భువనగిరి పట్టణంలోని ఆర్ బీ నగర్, హౌస్మన్వాడ, సంజీవ్ నగర్ కాలనీల్లో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గూడూరు నారాయణ రెడ్డి గురువారం పర్యటించి అక్కడి ప్రజలను కలిసి వార్డులలో సమస్యలను అడిగి తెలుసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భువనగిరి మున్సిపల్ లో డ్రైనేజీలు, రోడ్లు అస్తవ్యస్తంగా తయారవడంతో అక్కడి ప్రజలు ఇబ్బంది పడుతున్నారనీ, స్థానిక ఎమ్మెల్యే శేఖర్ రెడ్డి గానీ, అధికార పార్టీ నుండి గెలిచిన కౌన్సిలర్లు ఇప్పటి వరకూ వార్డుల్లో సమస్యల పరిష్కారం కోసం ఎలాంటి చర్యలు తీసుకోక పోవడం బీ ఆర్ ఎస్ పార్టీ అసమర్థ పాలనకు


సమస్యలు అడిగి తెలుసుకుంటున్న గూడూరు

నిదర్శనం అన్నారు. నారాయణ రెడ్డి మున్సిపల్ కమిషనర్ నాగిరెడ్డితో ఫోన్ లో మాట్లాడి ఆయా వార్డుల్లోని సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని విజ్ఞప్తి చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏర్పుల శివ, గీస కొండల్, ఎర్రబెల్లి నాగరాజ్, శివ ప్రసాద్, శ్రీరామ్ , కుమార్, నగేష్, తోటకూరి రాము, నవీన్, వెంకటేష్, తుమ్మల నగేష్, వంతు సన్నీ, పట్నం కపిల్, కృష్ణ చారి, గిరి చారి, ఉషా కిరణ్, రమేష్, తదితరులు పాల్గొన్నారు.

# ఇనుప సామాను దుకాణంలో పేలిన సిలిండర్ ఇద్దరు వ్యక్తులకు తీవ్రగాయాలు

**మనం మోత్కూర్:** పాత ఇనుప సామాను దుకాణంలో తుక్కు కింద కొన్న సిలిండర్ పేలి ఇరువురు వ్యక్తులు తీవ్రంగా గాయపడ్డారు. ఈ సంఘటన యాదాద్రి జిల్లా మోత్కూరు మున్సిపల్ కేంద్రంలో గురువారం చోటుచేసుకుంది స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం... మోత్కూరు మున్సిపల్ కేంద్రంలోని అంగడి బజార్లో ప్రభుత్వపాఠశాల సమీపంలో ఖలీమొద్దీన్ గత కొన్నేళ్లుగా పాత ఇనుప సామాను దుకాణం నిర్వహిస్తున్నాడు.దుకాణంలో కొన్ని రోజుల క్రితం కారుకు వాడే ఓ పాత గ్యాస్ సిలిండర్ ను తుక్కు కింద కొన్నారు. గురువారం ఇనుప సామానులో ఇనుము వస్తువులను దుకాణం యజమాని ఖలీమొద్దీన్ స్థానికుడైన పాలోజుసోమలింగాచారితో గ్యాస్ కట్టర్తో కటింగ్ చేయించగా ఆ సిలిండర్ కట్ చేస్తుండగా ఒక్కసారిగా పేలిమంటలు లేచాయి. దీంతో సోమలింగాచారి ముఖానికి, చేతులకు తీవ్ర గాయాలు కాగా, కటింగ్ సమయంలో ఆ సిలిండర్ ను పట్టుకున్న యువకుడు ఎండి.సతీఫ్ కు మంటలు అంటుకుని తీవ్ర గాయాలయ్యాయి. వెంటనే వారిని స్థానికులు ప్రైవేట్ ఆస్పత్రికి తరలించి ప్రథమ చికిత్స చేయించి మెరుగైన చికిత్స కోసం కుటుంబ సభ్యులు హైదరాబాద్ లోని ఓ ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు.

# ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి వైఖరి వల్లే పార్టీ మారాము

## విలేకరుల సమావేశంలో ఇటీవల కాంగ్రెస్లో చేరిన కౌన్సిలర్లు



**నల్గొండ- అక్టోబర్ 19 (మనం న్యూస్)** ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డి వైఖరి వల్లే తాము పార్టీ మారామని ఇటీవల టిఆర్ఎస్ నుండి కాంగ్రెస్లో చేరిన కౌన్సిలర్లు అన్నారు. గురువారం స్థానికంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డి ఇష్ట రాజ్యాంగ ప్రవర్తిస్తూ ఉండడం వల్లే తాము పార్టీ మారామన్నారు. సమావేశంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుమ్ముల మోహన్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ బుర్రి శ్రీనివాసరెడ్డి, నల్గొండ మున్సిపల్ వైస్ చైర్మన్ అబ్బగోని రమేష్ పాల్గొని ప్రసంగించారు. ఈ సమావేశంలో నల్గొండ జడ్పిటిసి వంగూరి లక్ష్మయ్య, మున్సిపల్ కౌన్సిలర్లు బొజ్జ శంకర్, గోగుల రాములమ్మ, గడియ శ్రీను హిమబిందు, బుర్రి రజిత యాదయ్య, కేసాని వేణుగోపాల్ రెడ్డి, ఏర్పుల రవి, సమద్, సమి, బసిరుద్దీన్, బోయినపల్లి శ్రీనివాస్, కయ్యూం బేగ్, తిప్పర్తి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జూకూరి రమేష్, ఎంపీటీసీలు గిరి చైతన్య, పాండు, కరుణాకర్ రెడ్డి, సైదులు, సురేందర్ రెడ్డి, కాంగ్రెస్ ,యూత్ కాంగ్రెస్ నాయకులు మందడి శ్రీనివాసరెడ్డి, మామిడి కార్తిక్ ,గాలి నాగరాజు, గురిజ వెంకన్న, పాదం అనిల్, వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.

# మాసాయిపేటలో కాంగ్రెస్ ఖాళీ

- పెద్ద ఎత్తున మహిళలు బీఆర్ఎస్ పార్టీలో చేరిక
- డిసిసిబి చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి



**యాదగిరిగుట్ట ,అక్టోబర్ 19 (మనం న్యూస్)** మాసాయిపేట గ్రామంలో కరుడుగట్టిన కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు బీఆర్ఎస్ పార్టీలో చేరారని గురువారం కాంగ్రెస్ పార్టీకి చెందిన మహిళా నాయకులు బీఆర్ఎస్ పార్టీలో చేరారని, మాసాయి పేటలో కాంగ్రెస్ పార్టీ ఖాళీ అయిందని టెస్కబ్ వైస్ చైర్మన్ డిసిసిబి చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి అన్నారు. మాసాయిపేటలో కాంగ్రెస్ పార్టీ నుండి బీఆర్ఎస్ పార్టీలో చేరిన మహిళ నాయకురాలకు పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన అనంతరం ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్ పథకాలు కు ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు బీఆర్ఎస్ పార్టీలో చేరుతున్నారని అన్నారు. ఆలేరు ఎమ్మెల్యే అనునిత్యం గ్రామ గ్రామాన తిరుగుతూ ప్రజల యోగక్షేమాలను తెలుసుకుంటూ వారి సమస్యలను పరిష్కరిస్తూ అభివృద్ధి సంక్షేమ పథకాలను అందిస్తూ వారి కష్టసుఖాలలో పాలుపంచుకు ంటూ నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారని అభివృద్ధిని చూసి బీఆర్ఎస్ పార్టీలో చేరుతున్నారని అన్నారు. ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి మాసాయిపేట గ్రామాన్ని దత్తత తీసుకొని గ్రామాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేశారని అన్నారు. ఈ కార్యక్రమంలో మాసాయిపేట సర్పంచ్ వంటేరు సువర్ణ ,వార్డు సభ్యులు బాబురావు ,వంటేరు సురేష్‌రెడ్డి, సిద్ధులు, నరసింగరావు తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టులకు పోస్టల్ బ్యాలెట్ ఓటు సదుపాయం

**మిర్యాలగూడ అక్టోబర్ 19 (మనం న్యూస్):** తెలంగాణ సహా నాలుగు రాష్ట్రాల్లో త్వరలో జరిగే ఎన్నికల్లో తొలిసారిగా జర్నలిస్టులు, 12 ఇతర విభాగాల ఉద్యోగులకు ఈసీ పోస్టల్ బ్యాలెట్ సౌకర్యం కల్పించింది. ఎఫ్సీఐ, ఎఎఐ, పీఐబీ, ఎయిర్, విద్యుత్ శాఖ, రైల్వే, వైద్యారోగ్య శాఖ, ఎయిర్ ఆర్ టిసి, పౌరసరఫరాల శాఖ, బీఎస్ఎన్ఎల్ వార్తల సేకరణ కోసం ఈసీ నుంచి పాస్ పొందిన జర్నలిస్టులు, ఫైర్ సిబ్బందికి కొత్తగా పోస్టల్ బ్యాలెట్ సౌకర్యం కల్పించారు. వీరంతా నవంబర్ 7వ తేదీలోగా ఫారం-12 డి కి దరఖాస్తు



చేయాలి. కాగా, కొత్త ఓటర్లకు నెలాఖరు నుంచి ఓటరు గుర్తింపు కార్డుల పంపిణీ జరగనుంది. ఈ ఏడాది రెండు విడతలుగా ఓటర్ల జాబితా ప్రకటించారు. 2023 జనవరి నుంచి కొత్తగా 40 లక్షల దరఖాస్తులను అధికారులు పరిష్కరించారు. జనవరి1 నుంచి 27 లక్షలా 50 వేలకు పైగా ఓటరు గుర్తింపు కార్డులను ముద్రించి తపాలా శాఖ ద్వారా ఓటర్ల చిరునామాలకే పంపిచారు. ఆ తర్వాత కొత్తగా ఓటు హక్కు వచ్చిన వారికి సంబంధించిన గుర్తింపు కార్డుల ముద్రణ కోసం ఇప్పటికే ఆర్డర్ ఇచ్చారు. మిగిలిన వారి కార్డుల ముద్రణ పూర్తిచేసి పంపిణీ చేయనున్నారు.

# నల్లు ఇంద్రసేనారెడ్డి త్రిపుర రాష్ట్ర గవర్నర్‌గా నియామకం పట్ల హర్షం వ్యక్తం చేసిన మోత్కూర్ బిజెపి నాయకులు



**మనం మోత్కూర్:** భారతీయ జనతా పార్టీ మాజీ రాష్ట్ర అధ్యక్షులు సీనియర్ నాయకులు నల్లు ఇంద్రసేనారెడ్డిని త్రిపుర రాష్ట్ర గవర్నర్గా నియమించినందుకు మోత్కూరు మున్సిపల్ బిజెపి శాఖ ఆధ్వర్యంలో హర్షం వ్యక్తం చేశారు ఈ సందర్భంగా బిజెపి పట్టణ అధ్యక్షులు పోచం సోమయ్య మాట్లాడుతూ నల్లు ఇంద్రసేనారెడ్డి విద్యార్థి దశ నుండి సామాన్య కార్యకర్తగా వివిధ ఓదాల్లో అంచెలంచెలుగా ఎదిగి క్రమశిక్షణ కలిగిన నాయకునిగా రాష్ట్ర అధ్యక్షులుగా పని చేసారని అన్నారు రైల్వే బోర్డు మెంబర్ కొనతం నాగార్జున రెడ్డి బిజెపి జిల్లా అధికార ప్రతినిధి గౌరి శ్రీనివాస్ మున్సిపల్ బిజెపి అధ్యక్షులు పోచం సోమయ్య ఉపాధ్యక్షులు ఆరే శ్రీనివాస్ ఎడ్ల రాము ప్రధాన కార్యదర్శులు సజ్జన్న మనోహర్ మరాఠీ అంజయ్య నాయకులు టంగుటూరు వెంకన్న మురారి శెట్టి అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీలోకి వలిగొండ మాజీ సర్పంచ్ పబ్బు ఉపేందర్ బోస్



**వలిగొండ, అక్టోబర్ 19 (మనం న్యూస్):** బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు వలిగొండ మాజీ సర్పంచ్ పబ్బు ఉపేంద్ర బోస్ త్వరలో కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకోనున్నట్లు తెలుస్తుంది. ఉపేందర్ బోస్ గతంలో బి ఆర్ఎస్ పార్టీలో చేరి వలిగొండ మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ గా పోటీచేసి ఆయన విజయం సాధించారు. అంతేగాక ఆ పార్టీలో చురుకైన కార్యకర్తగా పనిచేసి పార్టీలో మంచి గుర్తింపును కూడా సంపాదించాడు. కానీ మారుతున్న పరిణామాల నేపథ్యంలో ఆయన కాంగ్రెస్ పార్టీలో చేరేందుకు రంగం సిద్ధం చేసుకున్నారు. ఆయనతో పాటు మండలంలో చాలామంది అనిల్ కుమార్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరనున్నట్లు తెలుస్తుంది. పార్టీలో తన అనుచరులతో చేరేందుకు ముహూర్తం కూడా ఖరారు చేసుకున్నట్లు తెలుస్తుంది.

# ఇంటింటికి కాంగ్రెస్ ఆరు గ్యారంటీల విస్తృత ప్రచారం



**ఆత్మకూర్(ఎం), అక్టోబర్ 19 (మనం న్యూస్):** ఆత్మకూరు(ఎం) మండల కేంద్రం పొసానికుంటలో ఏఐసీసీ టిపిసిసి అదేశాల మేరకు ఇంటి ఇంటికి కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీల కార్డుపై విస్తృత ప్రచా రం గురువారం నిర్వహించారు. పట్టణ కాంగ్రెస్ పార్టీ నాయకులు, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు యాస లక్ష్మారెడ్డి, స్థానిక సర్పంచ్ జన్నాయికోడే నగేష్, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పోతగాని మల్లేశం, బురెడ్డి మల్లారెడ్డి, దొంతరబోయిన భాస్కర్, ఎలిమినేటి స్వామి, జెట్ట సురేందర్, ఎలగందుల శ్రీనివాస్, కానుకుంట్ల మహేష్, యూత్ కాంగ్రెస్ ఎన్ ఎస్ యు ఐ నాయకులు చిత్తార్ల అనిల్, గుండెగాని కిరణ్, యాస మురళి, లొడి రాజు, పోలపాక గణేష్, కొల ముఖేష్, ఎలగందుల పవన్ తదితరులు పాల్గొన్నారు.